## శ్రీ చైతన్య కాలేజీలో ఫుడ్ పాయిజన్..
## 100 మంది విద్యార్థులకు అస్వస్థత



మాదాపూర్,మేజర్ న్యూస్ :
మాదాపూర్ డివిజన్ కావూరి హిల్స్ శ్రీ చైతన్య కాలేజీ అక్షర కో గర్ల్స్ క్యాంపస్‌లో విద్యార్థులు శుక్రవారం అస్వస్థతకు గురయ్యారు. సుమారు 100 మంది విద్యార్థులు అస్వస్థతకు గురికావడంతో వారిని దగ్గరలోని ప్రైవేట్ ఆస్పత్రికి తరలించారు. ఫుడ్ పాయిజన్ అయినట్లు వెల్లడి కావడంతో ఎవరికీ తెలియకుండా చికిత్స చేయిస్తున్నారని విద్యార్థి సంఘం నాయకుడు నవీన్ యాదవ్ ఆరోపించారు. కనీసం తల్లిదండ్రులకు కూడా సమాచారం ఇవ్వలేదని, కాలేజీ నిర్వాహకులు వారి ఫోన్‌లు కూడా లిఫ్ట్ చేయడం లేదని ఆయన మండిపడ్డారు. విద్యార్థులకు మెరుగైన వైద్య చికిత్స అందించాలని లేదంటే కాలేజీని ముట్టడిస్తామని హెచ్చరించారు. చైతన్య కాలేజీలో ఇలాంటి ఘటనలు షరామామూలుగా మారాయని, ఫుడ్ సేఫ్టీ అధికారులు తరచూ తనిఖీలు చేయాలని అన్నారు. అయితే కాలేజీ యాజమాన్యం మాత్రం ఎవరికి ఫుడ్ పాయిజన్ కాలేదని, వైరల్ ఫీవర్ వచ్చిందని చెబుతున్నారు. వర్షాల నేపథ్యంలో పిల్లలకు వాంతులు, విరేచనాలు అయ్యాయని చెబుతున్నారు.

# ఉద్యమాలకు స్ఫూర్తి ప్రదాత కొండా లక్ష్మణ్ బాపూజీ

కొండా లక్ష్మణ్ బాపూజీ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించిన కమిషనర్ ఆమ్రపాలి కాట



హైదరాబాద్, మేజర్ న్యూస్ ( సిటీ ప్రతినిధి)స్వాతంత్ర్య సమరయోధుడు, తెలంగాణ ఉద్యమ నేత కొండా లక్ష్మణ్ బాపూజీ ఉద్యమాలకు స్ఫూర్తి ప్రదాత అని జిహెచ్ఎంసి కమిషనర్ ఆమ్రపాలి కాటా అన్నారు.
స్వాతంత్ర్య సమరయోధుడు, తెలంగాణ ఉద్యమ నేత కొండా లక్ష్మణ్ బాపూజీ 109వ జయంతిని పురస్కరించుకొని శుక్రవారం జిహెచ్ఎంసి ప్రధాన కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో కమిషనర్ ఆమ్రపాలి కాటా పాల్గొని ఆయన చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు.
ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ... కొండా లక్ష్మణ్ బాపూజీ తెలంగాణ స్వయం పాలన, ఆత్మగౌరవం కోసం పోరాటం చేసిన తొలి తరం ఉద్యమనేత అని, తెలంగాణ అస్తిత్వాన్ని చాటేందుకు కొండా లక్ష్మణ్ బాపూజీ చేసిన రాజీలేని పోరాటాలు ప్రతి ఒక్కరికి ఆదర్శమన్నారు. తెలంగాణ సాధన ఉద్యమం తొలి దశ నుండి మలి దశ వరకు పోరాడి స్ఫూర్తి ప్రదాతగా నిలిచారని అన్నారు. రాష్ట్ర సాధనకు పదవులను సైతం త్యజించిన త్యాగధనుడు అని, చేనేత రంగ అభివృద్ధికి కృషి చేశారని కొనియాడారు. ఆయన స్ఫూర్తిని కొనసాగించేందుకు మనమందరం కృషి చేసినప్పుడే వారికి గొప్ప నివాళులు అర్పించిన వారమవుతామని అన్నారు.
ఈ కార్యక్రమంలో అడిషనల్ కమిషనర్లు అశోక్ సామ్రాట్, యాదగిరిరావు, చీఫ్ ఎంటమాలజిస్ట్ డా.రాంబాబు, ఓ ఎస్ డి వేణుగోపాల్, పిఆర్‌ఓ విజయలక్ష్మి, ఏఎంసీ లు శారద, రమణ తదితరులు పాల్గొన్నారు.

## ఆస్పత్రి పక్కనే అనారోగ్యం..!



హయత్ నగర్, మేజర్ న్యూస్ః హయత్ నగర్ మండల కేంద్రంలోని ప్రభుత్వ దవాఖాన పక్కనే చెత్త వేశారు. మాతా శిశుసంరక్షణ కేంద్రం, ఆస్పత్రికి నిత్యం వందల సంఖ్యలో రోగులు, ప్రజలు వచ్చి వెళ్తుంటారు. రోగాలను నయం చేసుకునేందుకు ఇక్కడకు వస్తున్న ప్రజలకు, ఆస్పత్రి నుంచి బయటకు రాగానే చిన్న గేటు పక్కనే ఉన్న చెత్త రోగాలకు కేంద్రంగా మారింది. జీహెచ్ఎంసీ అధికారులు పట్టించుకోకపోవడంతో రోడ్డు పక్కనే ఉన్న ఈ చెత్త, రోడ్డుపైకి వస్తుంది. ఇక్కడే ఉన్న పలు వ్యాపార సముదాయాలకు కూడా ఇబ్బందిగా మారింది. ఆ పక్కనే ఉన్న హిందూ మాల దళిత శ్మశానవాటిక ఉండగా, లోపలికి వెళ్లే దారికి అడ్డుగా చెత్త వేశారు. మండల కేంద్రంలోని ప్రభుత్వ కార్యాయాలు కూడా ఇక్కడే ఉండడంతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. ఇప్పటికైనా అధికారులు పట్టించుకుని చెత్తను తొలగించాలని ప్రజలు కోరుతున్నారు

## గ్రేటర్‌లో అనుమతిలేని వాల్ పోస్టర్లు, వాల్ రైటింగ్స్‌పై నిషేధం

### జిహెచ్ఎంసి కమిషనర్ ఆమ్రపాలి కాట వెల్లడి



హైదరాబాద్, మేజర్ న్యూస్ (సిటీ ప్రతినిధి):హైదరాబాద్ బ్రాండ్ ఇమేజ్ పెంపొందించడం, సుందరీకరణ లక్ష్యంగా అనుమతులు లేని వాల్ పోస్టర్లు, వాల్ రైటింగ్ లను నిషేధించినట్లు జిహెచ్ఎంసి కమిషనర్ ఆమ్రపాలి కాట తెలిపారు. అనుమతులు లేకుండా గోడలపై పోస్టర్లు అంటించడం, వాల్ రైటింగ్స్ చేసినట్లైతే చర్యలు తప్పవని హెచ్చరించారు.ఆయా సర్కిళ్ల సంబంధిత డిప్యూటీ కమిషనర్లు తమ పరిధిలోని ప్రింటింగ్ ప్రెస్, సినిమా థియేటర్ యజమానులతో సమావేశం ఏర్పాటు చేసి గోడలపై వాల్ పోస్టర్స్, సినిమా పోస్టర్లు అంటించకుండా, వాల్ రైటింగ్ రాయకుండా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ విషయంలో డిప్యూటీ కమిషనర్లు అశ్రద్ధ వహించకుండా కఠినంగా వ్యవహరించాలని, అనుమతి లేకుండా వాల్ పోస్టర్లు, వాల్ రైటింగ్ చేసిన వారిపై తగిన చర్యలు తీసుకోవాలని, అవసరమైతే జరిమానాలు విధించాలని ఆదేశించారు. జరిమానాల వివరాల నివేదిక పంపించాలని కమిషనర్ ఉత్తర్వులు జారీ చేసారు.

## బడుగు-బలహీన వర్గాల సంక్షేమం కోసం బాపూజీ కృషి మరువలేనిది

### -జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి



సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః బడుగు-బలహీన వర్గాల సంక్షేమంకోసం నిరంతరం పాటుపడిన గోప్ప వ్యక్తి కొండా లక్ష్మణ్ బాపూజీ అని హైదరాబాద్ జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు. శుక్రవారం జిల్లా కలెక్టరేట్‌లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్లో జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన కొండా లక్ష్మణ్ బాపూజీ 109వ జయంతి కార్యక్రమంలో ఆయన పాల్గొని జ్యోతి ప్రజ్వలనచేసి,కొండా లక్ష్మణ్ బాపూజీ చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ కొండా లక్ష్మణ్ బాపూజీ జీవితాంతం ప్రత్యేక రాష్ట్ర సాదనకోసం బడుగు,బలహీన వర్గాల అభ్యున్నతికోసం నిరంతరం కృషి చేసినారని,వారి సేవలు మరువలేనిదన్నారు. అదనపు కలెక్టర్ కదిరవన్ పలని ప్రసంగిస్తూ క్విట్ ఇండియా ఉధ్యమం,నాన్ ముల్కీ,1969లో ప్రత్యేక రాష్ట్రంకోసం తన మంత్రి పదవిని త్యాగం చేసిన గొప్ప వ్యక్తి కొండా లక్ష్మణ్ బాపూజీఅని ఆయన కొనియాడారు. ఆయన అందించిన సేవలు ఏప్పటికి మరువలేనివని ఆయన గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో హైదరాబాద్ జిల్లా బి.సి. సంక్షేమ అధికారి జి. ఆశన్న,డి.టి.డబ్ల్యు.ఓ. ఆర్. కోటజీ, సి.పి.ఓ.డా. సురేందర్,డిఏస్సీడి.ఓ. పెరిక యాదయ్య,డి.పి.ఆర్.ఓ.అబ్దుల్ కలీం, డి.ఈ.ఐ.ఈ. అనంతం,ఎస్సీ కార్పొరేషన్ ఈ.డి. రమేష్, బి.సి.సహాయ సంక్షేమ అధికారులు కృష్ణాచారి,నరసింహులు,సంజీవులు,వసతి గృహాల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## కొండా లక్ష్మణ్ బాపూజీ సేవలను తెలంగాణ రాష్ట్రం ఎన్నటికీ మరువదు : ఎమ్మెల్యే కెపి.వివేకానంద్



జగద్గిరిగుట్ట మేజర్ న్యూస్ : కొండా లక్ష్మణ్ బాపూజీ తెలంగాణ రాష్ట్ర సాధన పోరాటాల్లో అన్ని దశల్లోనూ స్ఫూర్తిని నిలిపారని, అనగారిన వర్గాల హక్కుల సాధన కోసం సహకార రంగాల పటిష్టత కోసం జీవితమంతా కృషి చేశారని, వారి సేవలను తెలంగాణ రాష్ట్రం ఎన్నటికీ మరువదని ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ పేర్కొన్నారు. శుక్రవారం 126 జగద్గిరిగుట్ట లాస్ట్ బస్ స్టాప్ వద్ద నిర్వహించిన కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతి కార్యక్రమానికి ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ ముఖ్య అతిథిగా హాజరై ఆయన విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సంధర్భంగా ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు కోసం తన శాసన సభ్యత్వాన్ని తృణప్రాయంగా వదిలిపెట్టిన నిఖార్సైన తెలంగాణ వాధి కొండా లక్ష్మణ్ బాపూజీ అని అన్నారు. అంతేకాక చేనేత కార్మికుల సంక్షేమం, అభివృద్ధి కోసం తన జీవితాంతం కృషిచేసిన మహోన్నత వ్యక్తి కొండా లక్ష్మణ్ బాపూజీ అని అన్నారు. ఈ కార్యక్రమంలో పద్మశాలి సంఘం పల్లె దత్తాత్రేయ, డివిజన్ అధ్యక్షులు రుద్ర అశోక్, రంగారెడ్డి నగర్ డివిజన్ అధ్యక్షులు ఎర్వ శంకరయ్య, జగద్గిరిగుట్ట శ్రీ వెంకటేశ్వర దేవస్థానం మాజీ చైర్మన్ వేణు యాదవ్, రఘునందన్, బేతి గోపాల్, జల్దా లక్ష్మీనాథ్, రాములు, వడ్డెర సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఎత్తరి మారయ్య, నాయకులు బాబు గౌడ్, బిక్షపతి, వెంకట్ రెడ్డి, దాసు, బ్రహ్మానంద చారి, ప్రభాకర్, అజమ్, మెట్ల శ్రీను, తేరాల శ్రీనివాస్, మజ్జీ శ్రీనివాస్, నాని, హనుమంతు, డాక్టర్ నరేష్, పద్మశాలి సంఘం అధ్యక్షులు రాజేష్, సభ్యులు హరి నారాయణ, వంగరి విష్ణు, భూదే రాజశేఖర్, మురళి, నరసింహులు, రవి, శివశంకర్, మల్లేష్, లక్ష్మీనారాయణ, మారుతి తదితరులు పాల్గొన్నారు.

## మియాపూర్‌లో 9వ అంతస్తు పైనుంచి దూకిన సాఫ్ట్ వేర్ ఉద్యోగిని

మియాపూర్,మేజర్ న్యూస్ : మియాపూర్ మయూరి నగర్ లో 9వ అంతస్తు పైనుంచి దూకి సాఫ్ట్ వేర్ ఉద్యోగిని ఆత్మహత్య చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం%ల%. మియాపూర్ ప్రాంతం మయూరి నగర్ లోని దివ్య శక్తి అపార్ట్ మెంట్ లో సాయి సింధూర(29) అనే మహిళ సాఫ్ట్ వేర్ ఉద్యోగం చేస్తూ తన భర్త, బాబు తో కలిసి ఉంటుంది. గత కొంతకాలంగా అనారోగ్య సమస్యలతో పాటు భర్తతో విభేదాల వల్ల డిప్రెషన్ లో ఉంది. ఈ రోజు తాను ఉంటున్న అపార్ట్ మెంట్ తొమ్మిదో అంతస్తు పైనుంచి సింధూర దూకింది. తీవ్ర రక్త స్రావం కావడంతో ఆమె ఘటన స్థలంలోనే మృతి చెందింది. స్థానికుల సమాచారం మేరకు పోలీసులు ఘటనా స్థలానికి చేరుకొని కేసు నమోదు చేసి మృతదేహాన్ని పోస్టు మార్టం నిమిత్తం గాంధీ ఆస్పత్రికి తరలించారు. మృతురాలి తండ్రి ఇచ్చిన ఫిర్యాదుతో పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

# రాజ్‌భవన్‌లో సీపీఆర్ శిక్షణ కార్యక్రమం

**- బొమ్మ మీద స్వయంగా సీపీఆర్ చేసిన గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ - కిమ్స్ ఆస్పత్రి ఆధ్వర్యంలో ప్రపంచ గుండె దినోత్సవం సందర్భంగా శిక్షణ**

హైదరాబాద్,మేజర్ న్యూస్ :ఎవరికైనా ఎప్పుడైనా ఉన్నట్టుండి గుండెపోటు వస్తే..ఆ చుట్టుపక్కల ఉండేవారు ఎవరైనా కూడా వాళ్లను తాత్కాలికంగా అప్పటికప్పుడు కాపాడగలిగే అవకాశం ఉంది. అదే..సీపీఆర్. అంటే కార్డియో పల్మనరీ రీససిటేషన్. ఇందులో శిక్షణ పొందితే మనం మన చుట్టుపక్కల ఉన్నవారి ప్రాణాలను కాపాడగలిగే ధైర్యం వస్తుందని తెలంగాణ రాష్ట్ర గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ తెలిపారు. శుక్రవారం ఈ శిక్షణ కార్యక్రమాన్ని తెలంగాణ గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ ప్రారంభించారు. సాధారణ ప్రజలందరిలో కూడా సీపీఆర్ శిక్షణ కార్యక్రమం ప్రాధాన్యంపై అవగాహన పెంచాల్సిన అవసరం చాలా ఉందని ఆయన ఈ సందర్భంగా పేర్కొన్నారు. అన్ని కళాశాలల కరికులంలో కూడా దీన్ని ఒక భాగంగా చేర్చడం మంచిదని చెప్పారు. బహిరంగ ప్రదేశాల్లో ఏఈడీలను అందుబాటులో ఉంచాలని సూచించారు. సడన్ కార్డియాక్ అరెస్టు వీక్, ప్రపంచ గుండె దినోత్సవం సందర్భంగా సికింద్రాబాద్ కిమ్స్ ఆస్పత్రికి చెందిన సీనియర్ కార్డియాలజిస్టు, ఎలక్ట్రోఫిజియాలజిస్టు డాక్టర్ హయగ్రీవరావు ఆధ్వర్యంలోని బృందం రాజ్‌భవన్ లోని 200 మంది సిబ్బందికి సీపీఆర్ చేయడంలో శిక్షణ ఇచ్చింది. నిపుణులైన వైద్యులు, ఇతర సిబ్బంది వచ్చి.. కొన్ని బొమ్మలను తీసుకొచ్చి వాటి మీద సీపీఆర్ ఎలా చేయాలో నేర్పించారు. ఈ సందర్భంగా కోర్సు డైరెక్టర్, సీనియర్ కార్డియాలజిస్టు డాక్టర్ హయగ్రీవరావు మాట్లాడుతూ, ప్రతియేటా దాదాపు 7లక్షల మంది ఉన్నట్టుండి వచ్చే గుండెపోటు వల్ల మరణిస్తున్నారు. ఇది రోడ్డు మీద, బహిరంగ ప్రదేశాల్లో,కార్యాలయాల్లో,క్రీడా మైదానాల్లో, బస్టాండ్లు,రైల్వే స్టేషన్లు, విమానాశ్రయాల్లో... ఇలా ఎక్కడైనా జరగొచ్చు.భారతదేశంలో సాధారణంగా



55-65 ఏళ్ల మధ్యవారికి ఎక్కువగా గుండెపోటు సంభవిస్తోంది. ఇంకా చిన్నవయసు వారిలోనూ కొందరికి గుండెపోట్లు సర్వసాధారణంగా కనిపిస్తున్నాయి. అలాంటి సమయంలో ఆ చుట్టుపక్కల ఉన్నవారిలో ఎవరైనా సీపీఆర్ చేయడంలో శిక్షణ పొంది ఉంటే, వారి ప్రాణాలను అప్పటికప్పుడే కాపాడగలరు. ఇలా సీపీఆర్ చేయడం వల్ల మెదడుకు శాశ్వత నష్టం జరగకుండా కాపాడగలం.ప్రతి కుటుంబం లోనూ తప్పనిసరిగా కనీసం ఒక్కరైనా ఈ సీపీఆర్ చేయడంలో శిక్షణ పొంది ఉండాలన్నది మా ఆశయం”అని చెప్పారు. కిమ్స్ ఆస్పత్రి మెడికల్ డైరెక్టర్, క్రిటికల్ కేర్ విభాగం అధదిపతి డాక్టర్ సంబిత్ సాహు మాట్లాడుతూ, సీపీఆర్‌ను సరిగా చేయగలగడం, ఏఈడీని ఉపయోగించడం నేర్చుకోవడం చాలా ముఖ్యమని చెప్పారు. కార్యక్రమం ముగిసిన తర్వాత..శిక్షణ పొందిన వారందరికీ సీపీఆర్ సర్టిఫికెట్లను గవర్నర్ చేతులమీదుగాగ అందజేశారు.

## ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ పోరాటం స్ఫూర్తివంతం : పిట్టల శ్రీనివాస్



మల్కాజిగిరి, మేజర్ న్యూస్ : స్వాతంత్ర్య సమరయోధుడు,ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర సాధన కోసం తన జీవితమంతా పోరాడిన మహానీయుడు ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ అని పద్మశాలి కులబాంధవుడు, కాంగ్రెస్ సీనియర్ నేత పిట్టల శ్రీనివాస్ అన్నారు.శుక్రవారం ఓల్డ్ సఫిల్ గూడ చౌరస్తా లోని బీసీ భవన్ లో కొండా లక్ష్మణ్ బాపూజీ 109వ జయంతి కార్యక్రమంలో ఆయన పాల్గొని, బాపూజీ చిత్రపటానికి పూల మాల వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ..తెలంగాణ స్వరాష్ట్రం సాధన కోసం తన జీవితాన్ని త్యాగం చేసిన కొండా లక్ష్మణ్ బాపూజీ ఆదర్శ ప్రాయుడన్నారు. ఆయనను ప్రతి ఒక్కరూ ఆదర్శంగా తీసుకో వాలని సూచించారు. బడుగు, బలహీన వర్గాల వారి సంక్షేమం కోసం కొండా లక్ష్మణ్ బాపూజీ ఎంతో కృషి చేశారని తెలిపారు. తెలంగాణ రాష్ట్రం కోసం తపించి ఆయన చేసిన పోరాటం, త్యాగనిరతి స్ఫూర్తివంత మన్నారు. ప్రతి ఒక్కరూ ఆయన అడుగు జాడల్లో నడవాలని పిట్టల శ్రీనివాస్ పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంంలో సీనియర్ నాయకులు బత్తిని నరసింహగౌడ్, పిట్టల నాగ రాజు,సంపత్, గోపాల్, బాలరాజు, సుధాకర్, వంశీ నేత, నరేందర్,మందభాస్కర్, దశరధి నేత, వెంకటేష్ నేత, ఆంజనేయులు, సాంబ రాజు, సత్యనారాయణ, అజీజీ పాషా తది తరులు పాల్గొన్నారు.

## నిరంతరం మారుతున్న పని ప్రదేశానికి, మారుతున్న ఉద్యోగ పరిస్థితులు, పద్ధతులకు అనుకూలంగా ఎలా మార్చుకోవాలి” అనే థీమ్‌తో సమ్మిట్ నిర్వహణ



హైదరాబాద్,మేజర్ న్యూస్ : ఫెడరేషన్ ఆఫ్ ఇండియన్ ఛాంబర్స్ ఆఫ్ కామర్స్ ఇండస్ట్రీ (FICCI) గురువారం పూర్తి రోజు %ఎ=% ఎవల్యూషన్ సమ్మిట్-2024ను “ఎవాల్వింగ్ వర్క్‌ప్లేస్‌లు, వర్క్‌ఫోర్స్, వర్క్ అవుట్‌పుట్ మరియు వర్క్ ఎథోస్‌కు అనుగుణంగా” అనే థీమ్‌తో మాదాపూర్‌లోని హోటల్ ఆవాసాలో. నిర్వహించింది.శ్రీ శ్రీని రాజు చింతలపాటి, వైస్ చైర్మన్, యంగ్ ఇండియా స్కిల్స్ యూనివర్సిటీ, తెలంగాణబీ ఐల్యాబ్స్ క్యాపిటల్ వ్యవస్థాపకుడు మరియు ఛైర్మన్ %ఎ=% ఎలా రూపాంతరం చెందింది అనే దాని గురించి ఒక అవలోకనాన్ని అందించారు. ఇది ప్రాథమిక సిబ్బంది నిర్వహణ నుండి సంస్థాగత లక్ష్యాలను సాధించడంలో వ్యూహాత్మక భాగస్వామిగా మారింది. ఉపాధిలో సరఫరా మరియు డిమాండ్ అంతరాలను ఆయన ఎత్తిచూపారు. ప్రారంభ స్థాయి కార్మికుల జీతాలు ఎక్కువగా పెరగలేదు కానీ ఇతర పాత్రలకు జీతాలు అనేక రెట్లు పెరిగాయి. వేతనాల వ్యవస్థలో ఉన్న అసమానతలపై ఆయన మాట్లాడారు. %ఎ=% కోసం తయారీ రంగం లో ఉన్నటువంటి సరఫరా గొలుసు యంత్రాంగాన్ని ఆయన సూచించారు. HR పాత్ర మరియు ముఖచిత్రం ఎవరూ ఊహించనంతగా మారుతున్నాయి. సామర్థ్యం ఎంత ముఖ్యమైనదో ఫ్లెక్సిబిలిటీ కూడా అంతే ముఖ్యం. వ్యాపార చక్రాలు చిన్నవిగా మరియు మరింత అస్థిరంగా మారినందున పనితీరు అంచనా అనేది కీలకం. మెజర్‌మెంట్ మరియు మోడలింగ్ అనేది ప్రెడిక్టబిలిటీకి కీలకం అని %ఎవీ×% చైర్మన్ T. మురళీధరన్ ది ఫ్యూచర్ ఆఫ్ హెచ్‌ఆర్: ఎ రివల్యూషన్ ఇన్ మేకింగ్ అనే అంశంపై కీలకోపన్యాసం చేస్తూ అన్నారు.పని, శ్రామిక శక్తి మరియు కార్యస్థలం వేగంగా మారుతున్నాయని, భారతదేశంలో ఐదు భారీ ప్రతిఘటన ధోరణులను ఆయన వివరించారు. ఎక్కువ మంది మహిళలు చదువుకుంటున్నారు కానీ తక్కువ మంది మహిళలు పని చేయాలనుకుంటారు. మగ యువత పని కంటే ఇంట్లో కూర్చోవడానికి ఇష్టపడుతున్నారు . అదనపు సరఫరా కారణంగా సంఘటిత రంగంలో వాస్తవ వేతనాలు నిలిచిపోయాయి. బలవంతం లేకుండా జనాభా నియంత్రణ జరిగిందని, ఆదాయ అసమానతలు వేగంగా పెరుగుతున్నాయన్నారు.మారుతున్న ఉపాధి నిబంధనల ల్యాండ్‌స్కేప్‌ను ఆయన హైలైట్ చేశారు. ప్రస్తుత తరం ఉద్యోగులు పూర్తి సమయం నుండి సౌకర్యవంతమైన పనికి ప్రాధాన్యతనిస్తున్నారు. ఫుల్ టైమ్, పర్మినెంట్ ఉద్యోగుల రోజులు త్వరలో ముగియనున్నాయి అంటూ విస్మయపరిచే ప్రకటన చేశారు. FICCI తెలంగాణ స్టేట్ కౌన్సిల్ మాజీ ప్రెసిడెంట్ అయిన టి. మురళీధరన్ మాట్లాడుతూ ఫ్లెక్సిబుల్ వర్క్‌ఫోర్స్, పార్ట్ టైమ్, కాంట్రాక్టు, గిగ్ మరియు ఔట్‌సోర్సింగ్ వర్కర్లు భవిష్యత్తులో ఆదర్శంగా ఉండబోతున్నారని అన్నారు. ఈ విభిన్న శ్రామిక శక్తిని సమర్థవంతంగా నియమించుకోవడానికి, నిమగ్నం చేయడానికి మరియు భర్తీ చేయడానికి హెచ్‌ఆర్ ఫంక్షన్‌కు నైపుణ్యం అవసరం, అన్నారాయన. 2029-30 నాటికి భారతదేశంలో GIG వర్క్‌ఫోర్స్ 7.7 మిలియన్ల నుండి 23.6 మిలియన్లకు లేదా వ్యవసాయేతర శ్రామిక శక్తిలో 6.7%కి పెరుగుతుందని %చీ×ు×% అయోగ్ నివేదిక అంచనా వేసింది. అలంటి పరిస్థితులను ఎదుర్కోవడానికి మానవ వనరుల నిపుణులు సిద్ధంగా ఉన్నారా, అని ఆయన హాల్‌లోని 150 మంది %ఎ=% నిపుణులను అడిగాడు. ఆప్టిమస్ గ్రూప్ వ్యవస్థాపకుడు మరియు డైరెక్టర్ డాక్టర్ డి. శ్రీనివాస రెడ్డి తన ప్రత్యేక ప్రసంగంలో మాట్లాడుతూ గతంలో చాల చిన్నదిగా ఉన్న హెచ్‌ఆర్ ఇప్పుడు అభివృద్ధి చెందిందని మరియు వ్యాపార అభివృద్ధిలో వ్యూహాత్మక భాగస్వామిగా మారిందని అన్నారు.

## మౌలిక వసతుల కల్పనకు కృషి చేస్తా : ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి



కాప్రా,మేయర్ న్యూస్.. ఉప్పల్ నియోజక వర్గంలోని అన్ని డివిజన్ లలో మౌళిక వసతుల కల్పనకు కృషి చేస్తానని ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి పేర్కోన్నారు.శుక్రవారం కాప్రా డివిజన్ పరిధిలోని మెహర్ బాబాకాలనీలో స్థానిక కార్పోరేటర్ స్వర్ణరాజ్ శివమణిలో కలిసి ఎమ్మెల్యే పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన కాలనీలో నెలకోన్నసమస్యలను కాలనీ వాసులను అడిగి తెలుసుకున్నారు. ఆనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ ఉప్పల్ నియోజక వర్గంలోని అన్ని కాలనీలో మౌళిక వసతుల కల్పనకు తగిన కృషి చేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎఈ రోహిత్,బిఆర్ఎస్ పార్టీ నాయకులు బైరీ నవీన్ గౌడ్,ఇంద్రయ్య,కాలనీ వాసులు పాల్గోన్నారు.




కాప్రా,మేజర్ న్యూస్..ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవం సందర్భంగా శుక్రవారం కాప్రా ఫోకస్ ఫోటో గ్రాఫర్స్ అసోసియేషన్ అధ్వర్యంలో నిర్వహించిన స్పోర్ట్స్ మీట్ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మీర్ పేట్ హెచ్ బికాలనీ కార్పోరేటర్ జెరిపోతుల ప్రభుదాస్ హజరైనారు. ఈ సందర్బంగా ఫొటొ గ్రాఫర్స్ అసోసియేషన్ ప్రతినిధులు నిర్వహించిన క్రికెట్ పోటీలలో గెలుపోందిన జట్టుకు కార్పోరేటర్ ప్రభుదాస్ బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఫోటో గ్రాఫర్స్ అసోసియేషన్ సభ్యులు పాల్గోన్నారు.

# మెడికల్ క్యాంపుల ద్వార ప్రజలకు ఆరోగ్య భద్రత కల్పించాలి

## బీజేపి ఆ దిశగా కృషి చేస్తుంది – గౌతం రావు



ఎర్రగడ్డ, మేజర్ న్యూస్. పేద మధ్య తరగతికి కుటుంబాల ప్రజలకు ఆరోగ్య భద్రత కల్పించాలన్న సంకల్పముతో బీజేపి పార్టీ ఈ ఉచిత మెడికల్ క్యాంప్‌ల ఏర్పాటు శ్రీకారం చుట్టిందని ఆ పార్టీ సెంట్రల్ జిల్లా అధ్యక్షులు ఎన్.గౌతం రావు స్పష్టం చేశారు. ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ 75వ జన్మదినమును పురస్కరించుకొని ఆయన పిలుపు మేరకు జూబ్లీహిల్స్ నియోజకవర్గం బీజేపి పార్టీ ఆద్వర్యంలో (సేవా మహా యజ్ఞం) పేరుతో పలు సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. ఈ మేరకు సరిత కృష్ణ ఫౌండేషన్ వారి ఆద్వర్యంలో శుక్రవారం ఎర్రగడ్డ డివిజన్ ఓల్డ్‌సుల్తాన్‌నగర్ కమ్యూనిటీ హాల్‌లో బీజేపి పార్టీ నాయకులు ఉచిత మెడికల్ క్యాంప్ ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమాన్ని ప్రారంభించిన అనంతరం గౌతం రావు మాట్లాడుతూ పేద ప్రజలకు ముఖ్యంగా కావాల్సింది ఆరోగ్య భద్రత, ఈ విషయంపై దృషి సారించిన ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ పిలుపు మేరకు నగరంలోని అనేక ప్రాంతాల్లో ఉచిత మెడికల్ క్యాంపులు నిర్వహిస్తున్నామని తెలుపుతూ ప్రజా సేవకు ఎల్లప్పుడు కృషి చేస్తున్న సరిత కృష్ణ ఫౌండేషన్ నిర్వహకురాలు సరితను అభినందించారు. కంటెస్టెడ్ ఎమ్మేల్యే అభ్యర్ధి లంకాల దీపక్ రెడ్డి మాట్లాడుతూ ఎన్నికల సమయంలోనే కాకుండా ప్రజలు ఎదుర్కుంటున్న సమస్యల పరిష్కారానికి బీజేపి పార్టీ ఎల్లప్పుడు ముందు ఉంటుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు అట్లూరి రామకృష్ణ , నగర నాయకులు ప్రేంకుమార్, జూబ్లీహిల్స్ నియోజకవర్గం కన్వీనర్ కుంబాల గంగరాజు, డివిజన్ల అధ్యక్షులు రాజేష్ , కొత్త వెంకటేష్ , నాయకులు నాగేష్ , లక్ష్మణ్, గణేష్ , విజయ్, సత్యనారాయణ, మహిళా నేతలు సునిత, ప్రసన్న, డా.గాయత్రి, జ్యోతి తదితరులు పాల్గొన్నారు.

# ప్రొస్టేట్ క్యాన్సర్‌పై అవగాహనకు నడక - ప్రతి ఏడుగురు పురుషుల్లో ఒకరికి వచ్చే అవకాశం

## ఏఐఎన్‌యూ సీనియర్ డాక్టర్ శ్రీనివాస్

హైదరాబాద్,మేజర్ న్యూస్: ప్రతి ఏడుగురు పురుషుల్లో ఒకరికి వచ్చే అవకాశం ఉన్న ప్రోస్టేట్ క్యాన్సర్ విషయంలో ప్రతి ఒక్కరూ అవగాహన కల్పించుకోవాలని ఏషియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ నెఫ్రాలజీ అండ్ యూరాలజీ (ఏఐఎన్‌యూ) దిల్‌సుఖ్‌నగర్ ఫెసిలిటీ సీనియర్ కన్సల్టెంట్ యూరాలజిస్ట్ డాక్టర్ ఎన్. శ్రీనివాస్ తెలిపారు. సెప్టెంబరు నెలను ప్రోస్టేట్ క్యాన్సర్ అవగాహన మాసంగా గుర్తించి.. దీనిపై ప్రజల్లో అవగాహన కల్పించేందుకు కృషిచేస్తున్న నేపథ్యంలో, ఈ నెల 29న ఆదివారం ఏఐఎన్‌యూ దిల్‌సుఖ్‌నగర్ శాఖ ఆధ్వర్యంలో ఒక అవగాహన నడక కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు ఆయన విలేఖరుల సమావేశంలో తెలిపారు. ఈ సందర్భంగా డాక్టర్ శ్రీనివాస్ మాట్లాడుతూ, భారతదేశంలో ఊపిరితిత్తుల క్యాన్సర్ తర్వాత అత్యంత ఎక్కువగా వచ్చేది ప్రోస్టేట్ క్యాన్సరే. ప్రతి ఏడుగురు పురుషుల్లో ఒకరు దీని బారిన పడుతున్నారు. ఇది ఇంత విస్తృతంగా ఉన్నా, పురుషుల్లో దీని గురించిన అవగాహన మాత్రం చాలా తక్కువ. అందువల్ల ప్రపంచవ్యాప్తంగా ప్రోస్టేట్ క్యాన్సర్ గురించి అవగాహన కల్పించేందుకు సెప్టెంబర్ నెలను ప్రోస్టేట్ క్యాన్సర్ అవగాహన మాసంగా గుర్తించారు. సాధారణంగా ప్రోస్టేట్ క్యాన్సర్ అనేది శరీరమంతా విస్తరించేవరకూ దాని లక్షణాలు ఏవీ అంత త్వరగా బయటపడవు. అందువల్ల ముందస్తు పరీక్షలు చేయించుకోవడమే తరుణోపాయం. 50 ఏళ్లు దాటిన పురుషులందరూ ప్రతి సంవత్సరం ఒకసారి ప్రోస్టేట్ స్పెసిఫిక్ యాంటిజెన్ (పీఎస్ఏ), డిజిటల్ రెక్టల్ ఎగ్జామినేషన్ (డీఆర్ఈ) లాంటివి చేయించుకుంటే ఈ వ్యాధిని ప్రాథమిక దశలోనే గుర్తించవచ్చు అన్నారు. ముఖ్యంగా కుటుంబంలో ఎవరికైనా ఇంతకుముందు ప్రోస్టేట్ క్యాన్సర్ వచ్చినా, లేదా మూత్రవిసర్జనకు సంబంధించిన సమస్యలు ఏవైనా వచ్చినా తప్పనిసరిగా ఒక యూరాలజిస్టును సంప్రదించి, ప్రోస్టేట్ క్యాన్సర్ సంబంధిత పరీక్షలు చేయించుకోవాలి. ఈ వ్యాధి పై ప్రజలందరిలో అవగాహన కల్పించేందుకు, ఆదివారం ఉదయం 6.30 గంటలకి ఒక కిలోమీటరు నడక కార్యక్రమం నిర్వహిస్తున్నాం. ఇందులో మా ఆస్పత్రిలో గతంలో చికిత్స చేయించుకున్న రోగులతో పాటు ఆస్పత్రి వైద్యులు, ఇతర సిబ్బంది కూడా పాల్గొంటారు. ఇప్పటివరకు ఇందుకోసం 150 మంది వరకు పేర్లు నమోదు చేయించుకున్నారు" అని తెలిపారు. ఈ విలేఖరుల సమావేశంలో.. సీనియర్ యూరాలజిస్టు డాక్టర్ సుభాష్‌చంద్రబోస్, మహిళా యూరాలజిస్టు డాక్టర్ దీప్తి, నెఫ్రాలజిస్టు డాక్టర్ వలీ, ఎనస్థీషియన్లు స్నిగ్ధ, రామకృష్ణ, రఘునాథ్, సల్మాన్ తదితరులు పాల్గొన్నారు.




# జెటిఎల్ ఇండ్రస్టీస్ స్టాక్ సి ప్లీట్ బోనస్ ఇష్యూలపై సమావేశం

హైదరాబాద్, మేజర్ న్యూస్ : జెటిఎల్ ఇండ్రస్టీస్ లిమిటెడ్ స్టీల్ ట్యూబ్‌ల తయారీలో అత్యంత వేగంగా ఎదుగుతున్న కంపెనీ, అక్టోబర్ 3న కంపెనీ ఈక్విటీ షేర్ల స్ప్లిట్, సబ్-డివిజన్ కంపెనీ ఈక్విటీ షేర్‌హోల్డర్లకు బోనస్ షేర్ల జారీ ప్రతిపాదన పై బోర్డు సమావేశం జరుగనున్నట్లు ప్రకటించింది. ఇటీవలి కాలంలో,మహారాష్ట్రలోని మంగావన్‌లో గాల్వనైజ్డ్ ఐరన్ ప్లాంట్ విస్తరణను విజయవంతం గా పూర్తి చేసినట్లు సంస్థ వెల్లడించింది. ఈ సరికొత్త సౌకర్యం ప్రతి త్రైమాసికం 5,000 ఎంటి సామర్థ్యాన్ని పెంచుతుంది, దీని ద్వారా కంపెనీ విలువను జోడించిన ఉత్పత్తి వాటాను పెంచాలనే వ్యూహాన్ని అమలు చేస్తుంది. జెటిఎల్ మేనేజ్‌మెంట్ వ్యాఖ్యానిస్తూ, మహారాష్ట్ర లోని మంగావన్‌లో మా గాల్వనైజ్డ్ ఐరన్ ప్లాంట్ విజయవంతంగా ప్రారంభించడం మా వృద్ధి ప్రయాణంలో మరో కీలక ఘట్టం. ఈ విస్తరణ ప్రతి త్రైమాసికం 5,000 మెట్రిక్ టన్నుల ఉత్పత్తి సామర్థ్యాన్ని పెంచుతుంది, దీనివల్ల మా మార్కెట్ ప్రాధాన్యతను పెంచుకునే అవకాశం ఉంటుంది. అదేవిధంగా, సంవత్సరాంతానికి 40%-42% విలువ జోడించిన ఉత్పత్తుల వాటా లక్ష్యాన్ని చేరుకోవడంలో ఈ విస్తరణ కీలక పాత్ర పోషిస్తుంది. డైరెక్ట్ ఫార్మింగ్ టెక్నాలజీ ను రెండవ భాగంలో ప్రవేశపెట్టడం కూడా మా ఉత్పత్తులను మరింతగా మెరుగుపరుస్తుంది. ఈ సరికొత్త సౌకర్యం అధునాతన సాంకేతిక పరిజ్ఞానంతో సిద్ధంగా ఉంది,దీని వల్ల పరిశ్రమలో గట్టి పోటీలో నిలబడి, మా ఆపరేషన్‌లను పెద్దవిగా విస్తరించడానికి సహాయపడుతుంది. "మహారాష్ట్ర లో జీఐ ప్లాంట్ ప్రారంభం ద్వారా మా ఉత్పత్తి సామర్థ్యాలు పెరిగి, భవిష్యత్తులో మరింత వ్యాప్తి కోసం మా సంస్థకు చక్కని మార్గం ఏర్పడింది. మా వినియోగదారులు స్టేక్‌హోల్డర్లకు మరింత విలువను అందించడంలో అంకితభావం తో ఉంటామన్నారు. ఈ విస్తరణతో సరికొత్త అవకాశాలు లభిస్తున్నాయని, రాబోయే నెలల్లో మా ప్రదర్శనను పెంచడానికి మా లక్ష్యాలను చేరుకోవడానికి ఆసక్తిగా ఎదురుచూస్తున్నాం అని చెప్పారు.

## విఎన్‌ఆర్ విజెఐఈటికి గ్లోబల్ ఎడ్యుకేషన్ ఎక్సలెన్స్ అవార్డు



నిజాంపేట్ మేజర్ న్యూస్ : విఎన్‌ఆర్ విజెఐఈటికి గ్లోబల్ ఎడ్యుకేషన్ ఎక్సలెన్స్ అవార్డు లభించింది. యూనివర్సిటీ ఆఫ్ విండ్ సర్, కెనడా, గ్లోబల్ ఎడ్యుకేషన్ అండ్ కెరిర్స్ ఫోరం సంయుక్తంగా నిర్వహించిన కార్యక్రమంలో శుక్రవారం తెలంగాణ ప్రభుత్వ ముఖ్య కార్యదర్శి నవీన్ మెటల్ చేతుల మీదుగా విఎన్‌ఆర్ విజెఐఈటి డైరెక్టర్ ప్రొఫెసర్ బి చెన్నకేశవరావు, డాక్టర్ కిరణ్ చక్రవర్తుల పురస్కారాన్ని అందుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యా బోధనలో తమ కళాశాల సాధించిన ప్రగతి ఈ అవార్డుకి అర్హులుగా నిలిపిందని అన్నారు. కళాశాల మేనేజ్మెంట్ అధ్యాపకులు విద్యార్థుల సమిష్టి కృషి ఫలితమే ఈ పురస్కారం అని తెలిపారు.

## నేడు పలు ప్రాంతాలలో విద్యుత్ సరఫరాకు అంతరాయం

నిజాంపేట్ మేజర్ న్యూస్ :11కేవీ వోల్వో ఫీడర్ లో 1-30 నుండి 1-30 గంటల వరకు సాయి అనురాగ్ కాలనీ, కౌసల్య కాలనీ, రేణుక ఎల్లమ్మ కాలనీ, 11కేవీ జీపీఆర్ ఫీడర్ లో 1-00 నుండి 11-30 గంటల వరకు జీపీఆర్ లేఔట్, ఐడీపీఎల్ కాలనీ, శ్రీ హోమ్స్ ఫీడర్ లో 11-00 నుండి 11-30 గంటల వరకు క్రాంతి నగర్, శ్రీహోస్ కాలనీ, ఎస్ఎంఎస్ ఫీడర్ లో 11-00 నుండి 11-30 గంటల వరకు ఎస్ఎంఎస్ ఇండస్ట్రియల్ ఏరియా, 11కేవీ ఏసీ టైర్ అండ్ సాయినగర్ ఫీడర్ లో 12-00 నుండి 12-30 గంటల వరకు బొల్లారం ఇండస్ట్రియల్ ఏరియా, మమతా హాస్పిటల్ సాయి నగర్ ప్రాంతాలలో విద్యుత్ సరఫరా నిలిపివేయబడుతుందని బాచుపల్లి ఏఈ బి.శాంతికుమార్ ఒక ప్రకటనలో తెలియజేశారు.

# కార్పొరేటర్‌ను కలిసిన కాలనీ వాసులు



హయత్ నగర్, మేజర్ న్యూస్ః హయత్ నగర్ డివిజన్ పరిధిలోని శ్రీమహా గాయత్రీ హుడా కాలనీ సంక్షేమ సంఘం నూతనంగా ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా స్థానిక కార్పొరేటర్ నవ జీవన్‌రెడ్డిని వారు బుధవారం మర్యాదపూర్వకంగా కలిశారు. నూతన కాలనీ కమిటీ సభ్యులను శాలువాతో సత్కరించి, శుభాకాంక్షలు తెలిపారు. కాలనీ అభివృద్ధికి ఎలావేళలా తన సహాయ సహకారాలు ఉంటాయని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కాలనీ అధ్యక్షుడు దేవిసింగ్, ప్రధాన కార్యదర్శి లింగం కురుమ, గౌరవాధ్యక్షుడు రంగారెడ్డి, ఉపాధ్యక్షులు భగవంతు గౌడ్, కోశాధికారి మధు, శ్రీనివాస్ యాదవ్, రమేష్, వెంకటేశ్వర్లు, బలరాం రెడ్డి, కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు విస్తరణ పనులను

# త్వరతగతిన పూర్తి చేయండి

## సిటీ ప్లానర్‌కు కార్పొరేటర్ సీఎన్.రెడ్డి విజ్ఞప్తి



రహ్మత్‌నగర్, మేజర్ న్యూస్: రోడ్డు విస్తరణ అలాగే రహ్మత్‌నగర్ కూడలి అభివృద్ధికి అవసరమైన చర్యలను సాద్యమైనంత ప్రారంభించాలని డివిజన్ కార్పొరేటర్ సీఎన్.రెడ్డి విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు జీహెచ్ఎంసీ సిటీ ప్లానర్ శ్రీనివాస్‌ను శుక్రవారం తన కార్యాలయంలో సీఎన్.రెడ్డి కలిసి ట్రాఫిక్ జాం సమస్యలతో నిత్యం వాహనదారులు, స్థానికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కుంటున్నారు. మీరు పరిశీలించిఈ సమస్య పరిష్కారాం మేరకు అవసరమై చర్యలను వెంటనే ప్రారింభించాలని కోరుతూ సీఎన్.రెడ్డి శ్రీనివాస్‌కు వినతి పత్రం అంజేశారు. త్వరలో విజిట్ చేసి అక్కడ చేపట్టాల్సిన చర్యలను ఉన్నత అధికారుల దృష్టి కి తీసుకవెల్తానని శ్రీనివాస్ హామీ ఇచ్చినట్లు సీఎన్.రెడ్డి తెలిపారు.

# ఎలక్ట్రానిక్ మాడ్యూల్స్ సరఫరాకు ఆర్డర్ దక్కించుకున్న అపోలో మైక్రో సిస్టమ్స్




హైదరాబాద్, మేజర్ న్యూస్: అపోలో మైక్రో సిస్టమ్స్ లిమిటెడ్ , మిషన్ క్రిటికల్ అప్లికేషన్స్ కోసం కఠినమైన కస్టమ్ బిల్ట్ ఎలక్ట్రానిక్ హార్డ్‌వేర్ సాఫ్ట్‌వేర్ పరిష్కారాల రూపకల్పన, అభివృద్ధి, అసెంబ్లి పరీక్షలలో అగ్రగామి సంస్థగా, ప్రచండ్ మునిషన్ హార్డ్‌వేర్ (ఎంప్టీ) ఉత్పత్తికి సంబంధించి టెక్నాలజీ ట్రాన్స్‌ఫర్ కోసం షార్ట్‌లిస్ట్ చేసినట్లు ప్రకటించింది. సంస్థను ఆర్మమెంట్ రీసెర్చ్ అండ్ డెవలప్మెంట్ ఎస్టాబ్లిష్‌మెంట్ డిఆర్డిఓ ప్రచంద్ , మునిషన్ హార్డ్‌వేర్ ఉత్పత్తికి సంబంధించిన టెక్నాలజీ ట్రాన్స్‌ఫర్ కోసం ఎంపిక చేసింది. ప్రచండ అనేది యాంటీ-టాంక్ మునిషన్, ఇది పూర్తి వెడ్త్ అటాక్ సామర్థ్యాన్ని కలిగి ఉంటుంది. ఈ టెక్నాలజీ ట్రాన్స్‌ఫర్ సంస్థను భారత సాయుధ దళాలకు, మునిషన్ హార్డ్‌వేర్ తయారీ మరియు సరఫరా చేయడానికి సహాయపడుతుంది. ఈ ఉత్పత్తికి విస్తృత మార్కెట్ అవకాశాలు ఉన్నాయని, సంస్థ పెద్ద ఎత్తున ఉత్పత్తి చేయడానికి సిద్ధంగా ఉందని అంచనా వేస్తోంది.అదనంగా, సంస్థ రెలయబుల్ టెక్నోసిస్టమ్స్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ నుండి రూ. 5.72 కోట్ల విలువైన ఎలక్ట్రానిక్ మాడ్యూల్స్ సరఫరా కోసం ఆర్డర్ పొందినట్లు ప్రకటించింది.ఇటీవల, ఎకనామిక్ ఎక్స్‌ప్లోసివ్ లిమిటెడ్, డిఫెన్స్ రీసెర్చ్ అండ్ డెవలప్మెంట్ ఆర్గనైజేషన్ నుండి రూ. 4.70 కోట్ల విలువైన ఆర్డర్లు అందాయి. అదనంగా, మునిషన్స్ ఇండియా లిమిటెడ్ నుండి కిట్ కోసం సంస్థ అత్యల్ప బిడ్డర్ (ఎల్1)గా ప్రకటించబడింది, ఇది రూ. 72.26 కోట్ల ప్రాజెక్ట్. ముందుగా, సంస్థ భరత్ డైనమిక్స్ లిమిటెడ్ నుండి రూ. 10.90 కోట్ల విలువైన ఆర్డర్ పొందినట్లు ప్రకటించింది. ఈ ఆర్డర్ కింద అత్యాధునిక సాఫ్ట్‌వేర్ డిఫైన్ చేయబడిన యూనివర్సల్ హోమింగ్ సిస్టమ్ కోసం హేవీ వెయిట్ టార్పెడోస్ తయారవుతుంది.అదనంగా, ఈ హేవీ వెయిట్ టార్పెడోస్ డిఫెన్స్ మంత్రిత్వ శాఖ యొక్క ఎంబార్గో లిస్ట్‌లో ఉన్నాయి, ఇది స్వదేశీ సిస్టమ్స్ భారత సాయుధ దళాలలో ప్రవేశాన్ని ప్రోత్సహిస్తుంది.

# హైడ్రా కూల్చివేతల పర్వం అల్లాడుతున్న పేద జనం

పేదల ప్రభుత్వమంటే నిలువ నిడలేకుండా చెయ్యడమా ? : ఎమ్. పి. ఈటల





ఆల్వాల్, మేజర్ న్యూస్ : తెలంగాణ ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంతరెడ్డి తమ ప్రభుత్వం పేదల పక్షపాతీ అని చెప్పి, అమలుకు నోచుకోని ఆరు గ్యారంటీలా పేరుతో సంక్షేమ పథకాలను ప్రకటించి అధికారం లోకి వచ్చిన వంద రోజుల్లో అమలు చేస్తామని చెప్పి ఎ ఒక్క హామీ ని పూర్తి స్థాయిలో అమలు చేయక పోగా పెదలను గూడు లేని వారీగా చేస్తున్నారని మల్కాజ్గిరి పార్లమెంట్ సభ్యులు ఈటల రాజేందర్ దుయ్యబట్టారు. శుక్రవారం ఆయన ఓల్డ్ ఆల్వాల్ జొన్నబండ లోని సర్వేనెంబర్ 582, 583 సెర్వే నంబర్లలోని భూములను పరిశీలించారు ఇక్కడ గత వంద యేండ్లుగా నివాసముంటూ కూలీనాలి చేసి తమకంటూ ఓ చిన్న గూడును నిర్మించుకొని జీవిస్తున్న నిరుపేద కుటుంబాలకు, ఇది ప్రభుత్వ భూమియని అక్రమంగా ఇండ్లను నిర్మించుకున్నారని ఈ విషయాన్ని రెవెన్యూ అధికారులు ధ్రువీకరించినందున ఎందుకు ఖాళీ చేయించరాదో వివరణ ఇవ్వాలని లేనిచో కూల్చివేయడం జరుగుతుందని జి. హెచ్. ఎమ్. సి.నోటీసులు ఇచ్చిన విషయాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సత్యనారాయణ అనే వ్యక్తి పరిమితికి మించి అదనంగా ( సర్ ప్లస్ ల్యాండ్) ఉన్న భూమిని ప్రభుత్వానికి ఇచ్చేశారని . 60ఏళ్ళ వయస్సులో ఉన్న ఇక్కడున్న పెద్ద కొండయ్య చిన్న కొండయ్యలు వాళ్ళు ఇక్కడే పుట్టారని వంద సంవత్సరాల క్రితం ఇక్కడికి వచ్చి ఇక్కడ స్థిరపడ్డట్లుగా వారు తెలిపడం జరిగిందని అన్నారు.

72 ఏళ్ల క్రితం ఇల్లు కట్టుకోగా వీరికి ఇప్పుడు నోటీసులు పంపించడం విడ్డూరంగా ఉందన్నారు.

కాంగ్రెస్ పార్టీ అంటే పేదల కోసమే ఉంటుందని, పేదల సంక్షేమనికి కట్టుబడి ఉంటుందని పేదల కోసమే ఇల్లు కట్టిస్తారని ఒకవైపు చెప్తూ ఎన్నికల్లో ఓట్లు వేయించుకొని అధికారం లోకి వచ్చిన ముఖ్యమంత్రి రేవంత రెడ్డి ఒడ్డు దాటేదాకా ఓడ మల్లన్న ,ఒడ్డు దాటినంక బోడ మల్లన్న అన్న చందంగా రేవంతరెడ్డి పరిపాలన ఉండన్నారు.ఓట్లు వేసిన కర్మానికి వీళ్ళ ఇల్లు కూలగొడటుండటం హైడ్రా పేరుతో అక్రమ నిర్మాణల పేరుతొ కూల్చాడాన్ని పూర్తిగా వ్యతిరేకస్తున్నామని అన్నారు. వీరికి ఇందిరమ్మ ఇండ్లు ఇస్తే నేడు రేవంత రెడ్డి ఇండ్లను కూల్చే కార్యక్రమాన్ని చేపట్టారని ఏద్దేవ చేశారు. విరికి నోటీసులు ఇస్తున్నారు అంటే ప్రభుత్వం ఎంత నీచానికి ఒడిగడుతుందో ఆలోచించాలని అన్నారు.అప్పుడు ఇందిరాగాంధీ పట్టాలు ఇస్తే ఇప్పుడు రేవంత్ రెడ్డి కూలగొడుతున్నారన్నారు. హైడ్రా పేరుతొ కూల్చివేతలు చెప్పొట్టడం తో పేద జనం అల్లాడుతున్నారు. ఉన్నంత వర్గాలు ఆక్రమిబచి నిర్మానాలు చేపడితే వాటిని కులాచవచ్చు కానీ నిరుపేద కుటుంబాల ఇండ్లను కూల్చి వారి బ్రతుకులను బజారుపాలు చేస్తే చూస్తూ ఊరుకునే సమస్యే లేదనివసరమైతే పెదాలతో కలసి ఉద్యమిష్టామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ బీజేపీ నాయకులు, మాణిక్యరెడ్డి ఇతర క్యాద ర్ల నాయకులు, కార్యకర్తలు, స్థానికంగా నోటీసులందుకున్న భాధితులు పాల్గొన్నారు.

భూ కబ్జాదారులకు, ల్యాండ్ మాఫియాలకు, పైరవీ చేసుకున్న వారికి అండగా ఉంటున్న సర్కారు.. పేదలకు మాత్రం నిలువ నీడ లేకుండా చేస్తున్నారు.

మానవత్వం లేకుండా హైడ్రా అధికారులు పంపించి ఇల్లు కూలగొట్టి వారి బ్రతుకుల్లో మట్టికొట్టే దుర్మార్గానికి పాలుపడుతుంది రేవంత్ రెడ్డి సర్కారు.

# జియోలాజికల్ సర్వే ఆఫ్ ఇండియాలో ఘనంగా స్వచ్ఛత హి సేవ కార్యక్రమం



సిటీబ్యూరో,మేజర్న్యూస్ః.బండ్లగూడలోని జియోలాజికల్ సర్వే ఆఫ్ ఇండియా సదరన్ రీజియన్ ఆదేశాలమేరకు శుక్రవారం స్వచ్ఛత హి సేవా-2024లో ఏక్ పేడ్ మా కె నామ్ కార్యక్రమంగా సంస్థ అడిషనల్ డైరెక్టర్ జనరల్ అండ్ హెచ్ ఆఫ్ డిపార్టుమెంట్ సూరజ్ దోమజీ పటభజే,డిప్యూటీ కంట్రోల్లర్ ఆఫ్ స్టోర్స్ ఎస్. శంకరయ్యలతోకల్సి జి.ఎస్.ఐ. ప్రాంగణంలోని యూనిటీ పార్క్,డా.బి.ఆంబేద్కర్,మహత్మాగాంధీ పార్క్ ప్రాంగణంలో వివిధ రకాల పూల,పండ్ల మొక్కలను నాటారు.మొక్కల నాటే కార్యక్రమం అక్టోబరు,2వ తేదివరకు నిర్వహిస్తున్నట్లు వారు చెప్పారు. ఈ కార్యక్రమానికి డైరెక్టర్ అండ్ హెడ్ ఆఫీస్ హార్మోహన్ మిషరా అధ్యక్షత వహించారు. ఈ కార్యక్రమంలో డి.డి.జిలు ఎస్.ఎన్ పాత్ర,అన్షుమన్ ఆచార్య,ఎస్. శంకరయ్య,స్టోర్స్ ఆఫీసర్ ఆదర్ల మహేష్,ఆడ్మినిస్ట్రేటీవ్ ఆఫీసర్ మధిర సత్యనారాయణ,జె.డి.ఎస్. తారకేష్వరరావు, అధికారులు వి.వి. ఎస్. శర్మ,దివాకర్రెడ్డి,కె. నరేందర్ తదితరులు పెద్ద ఏత్తున అధికారులు,ఉద్యోగులు పాల్గొన్నారు.

# హరిహర కళాభవన్‌కు ఉత్సహంగా తరలిన ఉద్యమకారులు

★ ఫోరం జవహర్‌నగర్ అధ్యక్షులు పిన్నోజు సుధాకర్‌చారి ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున బయలుదేరిన ఉద్యమకారులు





జవహర్ నగర్, మేజర్న్యూస్ః తెలంగాణ ఉద్యకారుల ఫోరం రాష్ట్ర అధ్యక్షులు చీమ శ్రీనివాస్ పిలుపు మేరకు సికిందరాబాద్‌లోని హరిహర కళాభవనంలో నిర్వహించనున్న తెలంగాణ ఉద్యమకారులకు ఆత్మీయ ఘన సన్మాన కార్యక్రమానికి జవహర్‌నగర్ మున్సిపల్ కార్పోరేషన్ నుంచి ఉద్యమకారులు బయలుదేరారు. తెలంగాణ ఉద్యమకారుల ఫోరం జవహర్‌నగర్ అధ్యక్షులు పిన్నోజు సుధాకర్‌చారి ఆధ్వర్యంలో శుక్రవారం ఉదయం జవహర్‌నగర్ పట్టణం నుంచి 50 వాహనాల్లో ఉద్యమకారులు , మహిళలు పెద్ద సంఖ్యలో తరలివెళ్లారు. బాలాజీనగర్‌లోని అంబేద్కర్, జగ్జీవన్ రాం విగ్రహలకు పూలమాలలు వేసి జై తెలంగాణ అంటూ నినాదాలు చేస్తూ ర్యాలీగా బయలుదేరారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ...స్వతంత్ర సమరయోధులను ఎవిధంగా గుర్తించారో తెలంగాణ రాష్ట్రం కోసం పోరాటం చేసిన ప్రతి ఒక్క ఉద్యకారులను తెలంగాణ రాష్ట్ర సాధకుడిగా గుర్తించాలని డిమాండ్ చేశారు. తెలంగాణ రాష్ట్రం కోసం ఎవిదంగా పోరాటం చేశామో ఆదే విధంగా మరింత పోరాటం ఉదృతం చేసి మన హక్కులను సాధించుకోవాలని పిలుపునిచ్చారు. బయలుదేరిన వారిలో ఉద్యమకారుల ఫోరం ప్రధాన కార్యదర్శి కూటికంటి వెంకటేష్ గౌడ్, గౌరవ అధ్యక్షులు జిట్టా శ్రీనివాస్‌రెడ్డి, కుమ్మరి నర్సింహ, హోటల్ సత్యనారయణ, పాము భాస్కర్, తాండ్ర జలందర్, ఆనందాస్ ప్రకాష్, ఖాసీం , ఉపాధ్యక్షులు మూల సోమయ్యగౌడ్, సిద్దులుయాదవ్, రమేష్‌చారి, సాయికుమార్, కృష్ణయాదవ్, వెంకటనర్సయ్య, లింగోజి, మురళి, సత్యనారయణ, బండి నవీన్‌గౌడ్, ఎల్లస్వామి, జేమ్స్, సంతోష్, రమేష్, కొమురయ్య, గిరి, సతీష్ ముక్కర, మెకానిక్ శ్రీనివాస్, భూమా పౌల్, విజయ్, శ్రీనివాస్, అనంతలక్ష్మి అబ్బగోని పుష్ప, కుసుమ , మహిళలు తదితరులు తరలివెళ్లారు.

# సౌత్ ఎండ్ పార్క్ కాలనీ నూతన కార్యవర్గం ఎన్నిక

**అధ్యక్ష, కార్యదర్శులుగా ఎం, రమేష్, కార్యదర్శిగా టి. రవికుమార్**



వనస్థలిపురం,మేజర్న్యూస్ఃమన్సూరాబాద్ సౌత్ ఎండ్ పార్క్ కాలనీ సంక్షేమ సంఘం సభ్యులు సమావేశాన్ని ఏర్పాటు చేసుకొని నూతన కార్యవర్గానికి ఎన్నికలు నిర్వహించుకున్నారు. అధ్యక్షులుగా ఎం. రమేష్ విజయం సాధించగా, ప్రధాన కార్యదర్శిగా టి. రవికుమార్, ఉపాధ్యక్షులుగా ఎం.వి.యస్ మూర్తి, కోశాధికారిగా ఈ రామక్రిష్ణ, సహాయ కోశాధికారిగా డి. సుధాకర్, జాయింట్ సెక్రటరీగా వి. రాజేష్‌రావు, కార్యవర్గ సభ్యులుగా సిహెచ్. హరిప్రసాద్, టి. జగన్మోహన్‌రావు, జి. కృష్ణారావు, ఇసుకపల్లి లక్ష్మీనారాయణ, సిహెచ్. లక్ష్మయ్య, పిన్నింటి మమత, ఎస్. మురళి, జి. ప్రమీల, ఎస్.వి.సుబ్రహ్మణ్యం, జి. రమేష్, కె. రామ్మోహన్‌లు విజయం సాధించారు. ఈ సందర్భంగా అధ్యక్షులు రమేష్, ప్రధాన కార్యదర్శి రవికుమార్‌లు మాట్లాడుతూ తమపై నమ్మకంతో తమను గెలిపించినందుకు కాలనీ వాసులకు అందుబాఉటలో ఉంటూ కాలనీ అభివృద్ధికి కృషి చేస్తామన్నారు. సమస్యలను ఎప్పటికపుడు అధికారులు, ప్రజా ప్రతినిధుల దృష్టికి తీసుకువెళ్లి పరిష్కారం కోసం కృషి చేస్తామని తెలిపారు. కాలనీ ఎన్నికలలో విజయానికి సహకరించిన ప్రతి ఒక్కరికి ఈ సందర్భంగా వారు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. కరోనా సమయంలో కాలనీ వాసులకు అందుబాటులో ఉంటు వారు అందించిన సేవలను గుర్తించి రమేష్ కార్యవర్గానికి మళ్లీ పట్టం కట్టామని ఈ సందర్భంగా కాలనీ వాసులు తమ అభిప్రాయం వ్యక్తం చేశారు.

# గచ్చిబౌలిలో ప్రాధాన్యత క్రమంలో అభివృద్ధి పనులు చేపడుతున్నాం : కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి



గచ్చిబౌలి,మేజర్ న్యూస్ : గచ్చిబౌలి డివిజన్ పరిధిలోని గోపనపల్లిలో రూ.50 లక్షలతో నూతనంగా చేపడుతున్న సీసీ రోడ్డు నిర్మాణ పనులను శుక్రవారం డిఈ విశాలాక్షి, కాలనీ వాసులతో కలిసి కార్పొరేటర్ వి.గంగాధర్ రెడ్డి కాలనీలో ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా పనులు త్వరితగతిన పూర్తి చేయాలని అధికారులను కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి ఆదేశించారు.గచ్చిబౌలి డివిజన్ లో ప్రణాళిక బద్ధంగా అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతున్నామన్నారు. అదేవిధంగా భవిష్యత్తులో కూడా మరిన్ని పనులు చేపట్టి కాలనీలలో మౌనిక వసతులు కల్పించి ఆదర్శవంతంగా తీర్చిదిద్దుతామన్నారు.నాణ్యతా విషయంలో ఎక్కడా కూడా రాజీ పడకుండా నిర్ణీత సమయంలో సీసీ రోడ్డు పనులను పూర్తి చేయాలని కార్పొరేటర్ గారు అధికారులకు ఆదేశించారు. అనంతరం డివిజన్ కార్పొరేటర్ గోపనపల్లి వాసులతో మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు.ఈ కార్యక్రమంలో వర్క్ ఇన్స్పెక్టర్ లక్ష్మణ్, సీనియర్ నాయకులు రాజు నాయక్, శేఖర్, రంగస్వామి,మురుగ,పల్లవు చంద్రమౌళి, నరసింహ ,చిన్న,విక్రమ్ స్థానిక నేతలు ,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# జీవీఆర్ పురస్కారాలు...



ముషీరాబాద్,మేజర్న్యూస్ : నాట్యగురువులు, రంగస్థల వ్యాఖ్యాతలకు జీవీఆర్ కల్చరల్ ఫౌండేషన్ పురస్కారాలను ప్రదానం చేసారు త్యాగరాయగానసభలో సంస్థ ఛైర్మెన్ గుదిబండి వెంకటరెడ్డి ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. రేణుకాప్రభాకర్ (మంజీరా) , టీవీశిరీష(నృత్యాంజలి), క్రాంతినా రాయణ్ (క్రాంతి), అర్చనాగుత్తి(అర్చన), శేషభట్టార్ రజిత ఆచార్య (శ్రీలక్ష్మీ నారాయణ)-నృత్యగురువులను సత్కరించారు. బీవీపీ శ్రీలత, యం. రమణా చారి, కే.సుధామయి, బుర్రామోహనక్రిష్ణ, నీరజ అనకాపల్లి-రంగస్థల వ్యాఖ్యా తలను సత్కరించారు..డా.కేవీరమణాచారి, చింతలపూడి త్రినాథరావు,వడ్లకొండ వెంకట్రావు, నిర్మలాప్రభాకర్, డా.టీకే సుధీర్, యం.సుమలత,,విశ్వేకలు ఈ కార్యక్రమంలో అతిథులుగా పాల్గొన్నారు.

# అర్హులైన జర్నలిస్టులందరికీ ఇండ్ల స్థలాలకై కృషి : మోతె వెంకట్ రెడ్డి



మల్కాజిగిరి, మేజర్ న్యూస్ : అర్హులైన జర్నలిస్టులందరికి ఇండ్ల స్థలాలు వచ్చే విధంగా కృషి చేయనున్నట్లు టియుడబ్ల్యూజే (ఐజేయు) రాష్ట్ర కోశాధికారి మోతె వెంకట్ రెడ్డి తెలిపారు. శుక్రవారం ఆనంద్‌బాగ్ చౌరస్తాలోని శ్రీ వేంకటేశ్వర ఫంక్షన్ హాల్‌లో మల్కాజిగిరి నియోజకవర్గం జర్నలిస్టుల సమావేశం జరిగింది. నియోజకవర్గం ప్రధాన కార్యదర్శి మధుసుదన్ రెడ్డి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన మోతె వెంకట్ రెడ్డి మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వం అర్హులైన జర్నలిస్టులకు ఇండ్ల స్థలాలు ఇచ్చేందుకు రాష్ట్ర ప్రభుత్వం సుముఖంగా ఉందని, దీనికి తెలంగాణ ప్రెస్ అకాడమి రాష్ట్ర ఛైర్మన్ కె.శ్రీనివాస్ రెడ్డి తీవ్రంగా కృషి చేస్తున్నారని తెలిపారు. నియోజకవర్గాల్లో కనీసం 5 సంవత్సరాల అనుభవం ఉన్న జర్నలిస్టుల నుండి దరఖాస్తులు సేకరించేందుకు నియోజక వర్గాల వారిగా ఈ సమావేశాలు నిర్వహిస్తు న్నట్లు ఆయన తెలిపారు. అనంతరం జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు జి.బాలరాజు, వెంకట్రాంరెడ్డిలు మాట్లాడుతూ...అర్హులైన జర్నలిస్టులకు ఇండ్ల పట్టాలు ఇచ్చేందుకు ప్రభుత్వం సానుకూలంగా ఉందని, ఇప్పటి వరకు ఏ ప్రభుత్వం కూడ జర్నలిస్టులకు ప్రత్యేక జీ.వో క్రింద ఇండ్ల స్థలాలు ఇచ్చేందుకు ముందుకు రాలేదన్నారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. అర్హులైన ప్రతి ఒక్కరికి ఇంటి స్థలం వచ్చే విధంగా కృషి జరుగుతుందని వారు తెలియజేశారు. ప్రతి జర్నలిస్టు ఏదో ఒక్క చోట మాత్రమే దరఖాస్తును అందజేయాలని, సొసైటిలో ఉన్నట్లైతే వాటి నుండి ఎన్ఓసి తీసుకోవాల్సి ఉంటుందని వారు తెలిపారు. ప్రతి ఒక్కరు శనివారం సాయంత్రం లోపు తమ దరఖాస్తు ఫారాలను పూర్తిచేసి అంద జేయాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో టియుడబ్ల్యూజే గ్రామీణ విలేఖర్ల సంక్షేమ కమిటి రాష్ట్ర సభ్యులు ఎన్. బాలరాజు, జిల్లా కోశాధికారి భిక్షపతి,భాస్కర్ రెడ్డి, రాములు, వెంకటేష్, జర్నలిస్ట్ లు వై.విశాల్ యాదవ్, గోన సన్నెల్ రెడ్డి, మోహన్ రావు,లవకుమార్, శివకుమార్, మహేందర్, శ్రీరాములు, కృష్ణా రెడ్డి, చావా.శంకర్, వెంకటేష్ ,రామచంద్రం రాయుడు, శ్రీకాంత్, సంగమేష్,కృష్ణమూర్తి, మల్లేష్ గౌడ్, లక్ష్మారెడ్డి, రమణారెడ్డి,కుమ్మరి రాజు,సుధాకర్, సదానందచారి, రవియాదవ్, శివకుమార్, నాగరాజుగౌడ్ తదితరులు పాల్గొన్నారు.



# 30న చలో లేబర్ కమిషనరేట్‌కు తరలి రండి.. : సీఐటీయు నేతల పిలుపు




హిమాయత్ నగర్, మేజర్ న్యూస్ : కాంట్రాక్టు, ఔట్సోర్సింగ్, నాన్ పర్మినెంట్ కార్మికులు, ఉద్యోగులకు ఉద్యోగ భద్రత కల్పించాలని, కనీస వేతనాలు పెంచి కార్మిక చట్టాలు అమలు చేయాలని కోరుతూ ఈ నెల 30న చలో లేబర్ కమిషనరేట్ కు పిలుపునిచ్చామని సెంటర్ ఆఫ్ ఇండియన్ ట్రేడ్ యూనియన్ ( సిఐటియు) నేతలు తెలిపారు. ఈ మేరకు శుక్రవారం బషీర్బాగ్ ప్రెస్ క్లబ్లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో సిఐటియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పాలడుగు భాస్కర్, రాష్ట్ర ఉపాధ్యక్షులు భూపాల్ ,రాష్ట్ర కార్యదర్శి జే వెంకటేష్ ,రాష్ట్ర కోశాధికారి వంగూరి రాములు, ఎస్వి రమ మాట్లాడారు. 1979 – వలస కార్మిక చట్టాన్ని పటిష్టంగా అమలు పరచాలని, ఉద్యోగ భద్రత కల్పించాలని డిమాండ్ చేశారు. బిజెపి ప్రభుత్వం కార్పొరేట్ సంస్థల ప్రయోజనాల కోసం కార్మిక చట్టాలు మార్పు చేశారని అన్నారు. 29 చట్టాలను రద్దుచేసి నాలుగు లేబర్ కోడ్ లను తీసుకువచ్చిందని చెప్పారు. 8 గంటల పని దినానికి బదులు 12 గంటల పని దినం ప్రవేశపెట్టి కార్మికులను, ఉద్యోగులను బానిసలుగా మార్చిందని వాపోయారు. మహిళా కార్మికులకు రక్షణ కల్పించాలని, వేతన ప్రసూతి సెలవులు ఇచ్చి ఆదుకోవాలని కోరారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాష్ట్రంలో ఈ నాలుగు లేబర్ కోడ్ లను అమలు చేయమని అసెంబ్లీలో ప్రకటించాలనీ డిమాండ్ చేశారు. పెరుగుతున్న ధరలకు అనుగుణంగా ప్రతి ఐదు సంవత్సరాలకు ఒకసారి వేతనాలు పెంచాలని అన్నారు. కార్మికుల పాత జీవోలను సవరించి ప్రస్తుత అవసరాలకు అనుగుణంగా జీవోలను అమలుపరచాలని విజ్ఞప్తి చేశారు. పిఎఫ్, ఈఎస్ఐ, బోనస్ సెలవులు లేకుండా ప్రైవేటు సంస్థల్లో వెట్టి చాకిరి చేస్తున్నారని ఆవేదన చెందారు. ప్రస్తుత ధరల ప్రకారం కనీస వేతనం రూ. 26 వేలు గా నిర్ణయించాలని ప్రభుత్వాలను డిమాండ్ చేశారు. ఈ డిమాండ్ల సాధన కోసం ఈనెల 28న అన్ని జిల్లాల కలెక్టరేట్ల వద్ద ధర్నాలు, హైదరాబాద్ లేబర్ కమిషనరేట్ వద్ద ధర్నా కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అన్ని రకాల కార్మికులు ఉద్యోగులు పెద్ద సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని వారు పిలుపునిచ్చారు.

# ఘనంగా కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతి వేడుకలు



ముషీరాబాద్ మేజర్ న్యూస్ : మంత్రులు తుమ్మల నాగేశ్వర్ రావు, జూపల్లి కృష్ణారావు, పొన్నం ప్రభాకర్ గౌడ్, సీతక్క బాపూజీకి నివాళులు అరించారు.కొండా లక్ష్మణ్ బాపూజీ 109వ జయంతి వేడుకలకు రవీంద్రభారతీలో ఘనంగా నిర్వహించారు. వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర్ రావు, పర్యాటక, సాంస్కృతిక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు, బీసీ సంక్షేమం, రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్, పంచాయతీ రాజ్ శాఖ మంత్రి సీతక్క ఈ కార్యక్రమంలో పాల్గొని , కొండా లక్ష్మణ్ బాపూజీ చిత్రపటానికి పుష్పాంజలి ఘటించి, నివాళులర్పించారు.ఈ సందర్భంగా మంత్రి జూపల్లి మాట్లాడుతూ.. మూడు తరాల ఉద్యమ నేత, తెలంగాణ తొలి దశ ఉద్యమకారుడు, తెలంగాణ కొరకు మంత్రి పదవిని త్యాగం చేసిన మహెూన్నత వ్యక్తి కొండా లక్ష్మణ్ బాపూజీని ప్రతీ ఒక్కరు స్ఫూర్తిగా తీసుకోవాలన్నారు. పట్టుదలకు, నిజాయితీకి మారుపేరని, తాను నమ్ముకున్న సిద్ధాంతాల కోసం జీవితాన్ని త్యాగం చేసిన మహా పురుషుడని ఆయన కొనియడారు.

# నాణ్యతకు మారు పేరుగా ఎక్స్‌పో సిల్క్ కాటన్ వస్త్రాలు



సోమాజిగూడ/మేజర్ న్యూస్ :నాణ్యత కు మారు పేరు గా మినిస్ట్రీ ఆఫ్ టెక్స్టైల్స్ గవర్నమెంట్ ఆఫ్ ఇండియా ఆద్వర్యంలో నిర్వహిస్తున్నస్పెషల్ ఈవెంట్ ఎక్స్పో సిల్క్, కాటన్ వస్త్రాల్లో వందశాతం నాణ్యతకు వేదికగా నిలుస్తుందని మినిస్ట్రీ ఆఫ్ టెక్స్టైల్స్ వీవర్స్ సర్వీస్ సెంటర్ హెడ్ ఆఫ్ ఆఫీస్ డాక్టర్అరుణ్ కుమార్ అన్నారు. శుక్రవారం శ్రీనగరాకాలనీలో ఏర్పాటుచేసిన సమావేశంలోఅక్టోబర్ 1 నుండి 15 వరకూ అమీర్పేట కమ్మసంఘంలో నిర్వహించనున్న స్పెషల్ఈవెంట్ ఎక్స్పోకు సంబందించిన పోస్టర్ ను ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మినిస్ట్రీ ఆఫ్ టెక్స్టైల్స్ గవర్నమెంట్ ఆఫ్ ఇండియా ఆద్వర్యంలోదసరా, దీపావళి పండుగలను పురస్కరించుకొని చేనేత రంగంలో పద్మశ్రీ లతో పాటుఅనేక అవార్డులు, రివార్డులు అందుకున్న నిష్ణాతులైన చేనేత కళాకారుల ఉత్పత్తులనునేరుగా వినియోగదారులకు అందించేందుకు తాము ఈ ఎక్స్పోను ఏర్పాటు చేస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ ఎక్స్పోను రాష్ట్ర టెక్స్టైల్స్ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావుప్రారంభిస్తారని తెలిపారు. దేశంలో ప్రముఖ రాష్ట్రాలకు చెందిన నాణ్యమైన చెందేరి,కోల్కటా, నారాయణపేట్,పటోల, ఉప్పాడ, మంగళగిరి, వెంకటగిరి, కాంత, బెనారస్,గద్వాల్, గుజరాత్, టసర్, పోచంపల్లి, ఇక్కత్తో లాంటి వస్త్రాలను వినియోగదారులకు అందుబాటులో ఉంచుతున్నట్లు తెలిపారు.

# ప్రత్యేక ప్రణాళికతో ముంపు సమస్యకు పరిష్కారం

## కార్పొరేటర్ బానోత్ సుజాత నాయక్



కర్మన్ ఘాట్, మేజర్ న్యూస్ :హస్తినాపురం డివిజన్ పరిధిలోని అగ్రికల్చర్ కాలనీలో కార్పొరేటర్ బానోత్ సుజాత నాయక్ హైదరాబాద్ వాటర్ వర్క్స్ జనరల్ మేనేజర్ బలరామరాజు మేనేజర్ సురేష్ జిహెచ్ఎంసి అసిస్టెంట్ ఇంజనీర్ మల్లికార్జున్ గౌడ్ వర్క్ ఇన్స్పెక్టర్ సత్యనారాయణ అధికారులతో కలిసి కార్పొరేటర్ బానోత్ సుజాత నాయక్ శుక్రవారం పర్యటించి కాలనీలో నెలకొన్న డ్రైనేజ్ సమస్య తక్షణమే పరిష్కరించాలని ఆదేశించడం జరిగింది. రాబోయే రోజుల్లో డ్రైనేజీ సమస్య లేకుండా హస్తినాపురాన్ని తీర్చిదిద్దాలని ఇప్పటికీ కొన్ని కాలనీలో వర్షాకాలంలో వచ్చే వరద ముంపునకు గురవుతున్నాయని, అట్టి సమస్య పరిష్కారం కోసం ప్రత్యేక ప్రణాళికలు సిద్ధం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో అగ్రికల్చర్ సంక్షేమ సంఘం అధ్యక్షుడు చంద్రమోహన్ రెడ్డి ,జితేందర్ రెడ్డి ,రాము ,గోపిరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# కబ్జాదారుల నుండి నవజీవన్ నగర్ పార్క్ స్థలాన్ని రక్షించాలి

## సీపీఎం పార్టీ బాలానగర్ మండల కార్యదర్శి ఐలాపురం రాజశేఖర్



కూకట్ పల్లి మేజర్ న్యూస్ :కూకట్ పల్లి నియోజకవర్గం లోని బాలానగర్ మండల రెవెన్యూ పరిధిలో నవజీవన్ నగర్ లో దాదాపు రూ.7 కోట్ల విలువ గల జీహెచ్ఎంసీ పార్కును కాజేసేందుకు కొంతమంది కుట్ర చేస్తున్నారని సీపీఎం పార్టీ బాలానగర్ మండల కమిటీ ఆరోపించింది. డివిజన్ పరిధిలోని బాలానగర్ మండల రెవెన్యూ పరిధిలోని 69వ సర్వేనెంబర్ ప్రకారం 11 గుంటల ప్రభుత్వ భూమిలో గతంలో ఈ పార్కును ఏర్పాటు చేశారు. అధికారులు ఇక్కడ సుమారు 1000 కి పైగా కుటుంబాలు నివసిస్తూ ఉండడంతో వారికి ఉపయోగపడే విధంగా ఈ పార్కును జిహెచ్ఎంసి అధికారులు రూపొందించారు. ఈ పార్క్ నీ కాపాడుకోవాల్సిన బాధ్యత అందరి పై ఉన్నది అని అన్నారు. అదే విధంగా ఈ పార్క్ లో మౌలిక సదుపాయాలు మరియు మొక్కలు, గార్డెన్ లను పెంచాలని అన్నారు . ప్రభుత్వ భూములను కాపాడుకోవాలని ప్రజలకు ఉపయోగపడే విధంగా చూడాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ బాలానగర్ శాఖ కార్యదర్శి పి. శంకర్ సభ్యులు జి. జగన్,జి. సుగుణ లు పాల్గొన్నారు.

# ఆర్టీసీ రాములుకు ఘనంగా జన్మదిన వేడుకలు

## అంబర్‌పేట్ సీనియర్ సిటిజన్ వాకింగ్ గ్రూప్ నుండి బర్త్ డే విషెస్





హైదరాబాద్ మెజార్ న్యూస్ (సిటీ ప్రతినిధి):అంబర్పేట్ సిపిఎల్ గ్రౌండ్ వాకింగ్ గ్రూప్ ఆధ్వర్యంలో రాములు పుట్టినరోజును ఆయన స్వగృహంలో స్నేహితులందరూ కలిసి కుటుంబ సభ్యుల సమక్షంలో పుట్టినరోజు వేడుకను ఘనంగా నిర్వహించారు. పుట్టినరోజు సందర్భంగా మిత్రులందరు కలిసి శాలువా కప్పి సన్మానం చేసి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం రాములు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపిన మిత్రులందరికీ మిఠాయిలు పంచి పేరుపేరునా ధన్యవాదాలు తెలిపారు. తన పుట్టినరోజు ను మిత్రులతో కుటుంబ సభ్యుల మధ్య జరిపినందుకు ఆనందం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమానికి దేవరుప్పుల ఆంజనేయులు పద్మ పాండురంగం, దేవరుప్పుల విజయ్ కుమార్, పూజారి సోమయ్య గౌడ్, దయానంద్, దేవరుప్పుల బాలకృష్ణ , మల్లేష్ గౌడ్ , గంగాధర్, హంశారం , తండు అంజయ్య గౌడ్, తదితరులు మిత్రులు పాల్గొన్నారు

# వక్ఫ్ బోర్డు పేరుతో ప్రజలను ఇబ్బంది పెట్టొద్దు : ఆకుల సతీష్



నిజాంపేట్ మేజర్ న్యూస్ : కుత్బుల్లాపూర్ నందు సర్వే నెంబర్ 58 నుండి 226 వరకు వక్ఫ్ బోర్డు ఉత్తర్వులు అంటూ దాదాపు 168 ప్రతి సర్వే నెంబర్లలో 41 గుంటల చొప్పున నిషేధిత జాబితాలో పెట్టడం చట్ట విరుద్ధమంటూ, వక్ఫ్ బోర్డు గెజిట్ నోటిఫికేషన్ లేకుండా, మొత్తం సర్వే నెంబర్లు ఎన్ని? వాటి విస్తీర్ణం ఎంత? కనీసం రెవెన్యూ అధికారుల నుండి సరైన సమాచారం లేకుండా వక్ఫ్ బోర్డ్, రిజిస్టర్ వచ్చిన ఉత్తర్వులంటూ 172 ఎకరాల నందు అమ్మకాలు/ కొనుగోలు నిషేధించడం వల్ల ప్రజలు ఇబ్బంది పడుతున్నారని ఆకుల సతీష్ పేర్కొన్నారు. శుక్రవారం తక్షణమే నిషేధిత జాబితాలోని దాదాపు 168 సర్వే నెంబర్లలోని ప్రవేటు భూములను నిషేధిత జాబితాలో నుంచి తొలగించాలని ఎస్ ఆర్ ఓ కుత్బుల్లాపూర్ సురేందర్ ను కోరుతూ విజ్ఞాపన పత్రం అందజేశారు. అలాగే కుత్బుల్లాపూర్ డిప్యూటీ ఎమ్మార్వో కు కూడా ఫిర్యాదు చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మేడ్చల్ జిల్లా కుత్బుల్లాపూర్ మండల్ పరిధిలో వక్ఫ్ బోర్డ్ ఉత్తర్వులు ప్రకారం ఆఫీస్ ఆఫ్ ది కమిషనర్ ఇన్స్పెక్టర్ జనరల్ రిజిస్ట్రేషన్ అండ్ స్టాంప్స్ తెలంగాణ, ఇతరుల ప్రకారం స్థానిక కుత్బుల్లాపూర్ ఎస్ ఆర్ ఓ సర్వే నెంబర్ 58 నుంచి 226 వరకు ప్రతి సర్వే నెంబర్లు 41 గుంటలు చొప్పున నిషేదిత జాబితాలో పెట్టడం వల్ల ఈరోజు 168 సర్వే నెంబర్లలో ఎలాంటి రిజిస్ట్రేషన్లు కాకుండా ప్రజలు ఇబ్బందులకు గురవుతున్నారని అన్నారు. అంతేకాకుండా వక్ఫ్ బోర్డు ఉత్తర్వుల ప్రకారం వారికి 5.14 ఎకరాలు మాత్రమే కనిపిస్తుందని, అంతేకాకుండా రెవెన్యూ రికార్డుల ప్రకారం కుత్బుల్లాపూర్ మండలంలో 34 ప్రదేశాల్లో 41 ఎకరాలు ఉన్నట్టుగా స్పష్టమవుతుందన్నారు. వక్ఫ్ బోర్డు ఉత్తర్వులు ప్రకారం ఏ సర్వే నెంబర్లలో ఎంతెంత భూమి వారికి ఉన్నదో స్పష్టంగా పేర్కొనకపోవడం, అదే విధంగా రెవెన్యూ అధికారులు వక్ఫ్ బోర్డుకు సంబంధించిన ఎన్ని సర్వే నెంబర్లు నందు వారికి ఎంత విస్తీర్ణంలో భూమి ఉన్నదో స్పష్టంగా పేర్కొంనలేదన్నారు. ఇప్పటి వరకు ఎస్ ఆర్ వో కి ఇవ్వకపోవడం వల్ల మరియు ఎస్ ఆర్ ఓ పైన నుంచి ఐజి రిజిస్టర్ నుంచి వచ్చిన ఉత్తర్వుల ప్రకారం సర్వేనెంబర్ 58 నుంచి మొదలుకొని సర్వే నెంబర్ 26 వరకు ప్రతి సర్వే నెంబర్ నందు (168) 41 గుంటలు నిషేధిత జాబితాలో పెట్టడం వల్ల ఆ భూముల నందు నిర్మించబడి ఉన్న భవనాలకి, ఖాళీ ప్రదేశాలకి నిర్మాణంలో ఉన్న వాటికి అమ్మకాలు, కొనుగోలు, నిర్మాణ అనుమతులు వంటి అంశాలపై ప్రజలు ఇబ్బంది పడుతున్నారన్నారు. అంతేకాకుండా సర్వే నెంబర్ 58 నుంచి 226 మధ్యలో కొన్ని సర్వే నెంబర్ల విస్తీర్ణం 41 గుంటల కన్నా తక్కువ ఉన్నా కూడా 41 నిషేధిత జాబితాలో పెట్టడం ఆశ్చర్యాన్ని కలిగిస్తుందన్నారు. తక్షణమే కుత్బుల్లాపూర్ ఎస్ఆర్వో మరింత స్పష్టమైన వక్ఫ్ బోర్డు ఆస్తులకు సంబంధించిన సమాచారం అటు వక్ఫ్ బోర్డు నుంచి కానీ, రెవెన్యూ అధికారుల నుంచి తెప్పించుకున్నాంక మాత్రమే నిషేధిత జాబితాలో సర్వేనెంబర్ 58 నుంచి 226 వరకు పెట్టాలని, స్పష్టత లేకుండా 168 సర్వే నెంబర్లలో నిషేధిత జాబితాలో శాస్త్రీయంగా లేకుండా ప్రతి సర్వే నెంబర్లులో 41 గుంటలు పెట్టడం, తక్షణమే నిషేధిత జాబితాలో ఉంచి తీసివేయాలన్నారు. పూర్తి సమాచారం పొందిన తర్వాత మాత్రమే వక్ఫ్ బోర్డు ఆస్తులకు సంబంధించిన స్థలాలను నిషేధిత జాబితాలో పెట్టాలన్నారు. ఈ విధంగా జరుగుతున్న ప్రజాప్రతినిధులు చర్యలు తీసుకోవడం లేదు అని ఎద్దేవా చేశారు. ఈ సమస్యను పై అధికారుల దృష్టికి తీసుకెళ్లామని,10-15 రోజుల పరిధిలోని పరిష్కరిస్తామని ఎస్ ఆర్ ఓ హామీ ఇవ్వడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో నల్ల జయశంకర్ గౌడ్, పులి బాల్రాజ్, అమలేశ్వరి, ఆంజనేయులు, శ్యామ్ కిరణ్ రెడ్డి, అరుణ్, చందు, ఈశ్వర్ రెడ్డి, కుమార్ గౌడ్, గోపి తదితరులు పాల్గొన్నారు.

# అటు శుభ్రత... ఇటు జల సంపద



- 90 రోజుల స్పెషల్ డ్రైవ్ చేపడుతున్నట్లు ఎండి అశోక్ రెడ్డి వెల్లడి
- సీవరేజ్ క్లీనింగ్, ఇంకుడు గుంతలపై స్పెషల్ డ్రైవ్
- సీవరేజ్ ఓవర్ ఫ్లోకు చెక్ పెట్టేందుకు ప్రత్యేక కార్యాచరణ
- ఈ ఏడాది ఆఖరి వరకు 90 రోజుల పాటు నిర్వహణ
- గాంధీ జయంతి నుంచి ప్రారంభం

హైదరాబాద్ మేజర్ న్యూస్ (సిటీ ప్రతినిధి):హైదరాబాద్ మహా నగరాన్ని సీవరేజ్ ఓవర్ ఫ్లో ఫ్రీ సిటీగా మార్చాలనే గౌరవ ముఖ్యమంత్రి .రేవంత్ రెడ్డి లక్ష్యాన్ని సాధించడంలో భాగంగా 90 రోజుల స్పెషల్ డ్రైవ్ చేపడుతున్నట్లు ఎండీ అశోక్ రెడ్డి తెలిపారు. సీవరేజ్ ఓవర్ ఫ్లో ఫ్రీ సిటీతో పాటు, భూగర్భ జలాలు పెంచాలనే గౌరవ సీఎం ఆలోచన, ఆదేశాల మేరకు.. అక్టోబర్ నుంచి డిసెంబర్ వరకు స్పెషల్ డ్రైవ్ చేపడుతున్నట్లు ఆయన వెల్లడించారు. ఈ మహత్తర కార్యక్రమాన్ని గాంధీ జయంతి నాడు ప్రారంభిస్తున్నట్లు తెలిపారు. ఈ స్పెషల్ డ్రైవ్ పై జలమండలి సీజీఎంల నుంచి కిందిస్థాయి మేనేజర్ అధికారి వరకు వర్క్ షాప్ నిర్వహించారు. ఖైరతాబాద్ లో ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఇంజినీరింగ్ లో శుక్రవారం జరిగిన ఈ కార్యక్రమాన్ని ఎండీ జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో ఎండీ అశోక్ రెడ్డి మాట్లాడుతూ... ఈ స్పెషల్ డ్రైవ్ లో తరచూ వచ్చే సీవరేజ్ సమస్యలపై వచ్చే ఫిర్యాదుల్ని తగ్గించుకోవడంతో పాటు దీర్ఘకాలికంగా అపరిష్కృతంగా ఉన్న సమస్యలను గుర్తించి, వాటికి శాశ్వత పరిష్కారం చూపెట్టాలని తెలిపారు. రోజూ అధికశాతం ఫిర్యాదులు సీవరేజ్ సమస్యలపైనే వస్తున్నాయని.. వాటికి ఒక శాశ్వత పరిష్కారం చూపించాలన్నారు. ఈ స్పెషల్ డ్రైవ్ లో మన హైదరాబాద్ ను శుభ్రంగా మార్చాలని చెప్పారు. ఈ 3 నెలల పనితీరు ఎంసీసీ ఫిర్యాదులపై ప్రభావం చూపిస్తుందని వివరించారు. ఈ డ్రైవ్ లో సమర్థంగా పనిచేస్తే 30-40% ఫిర్యాదులను తగ్గించవచ్చని పేర్కొన్నారు. అంతే కాకుండా ఈ స్పెషల్ డ్రైవ్ లో మురుగునీటి నిర్వహణపై క్షేత్ర స్థాయిలో ప్రజలకు అవగాహన కల్పించాలని సూచించారు.భవిష్యత్తులో వాటర్ ట్యాంకర్ల డిమాండ్ లేకుండా చెయ్యడానికే ఇంకుడు గుంతలు నిర్మించుకోవాలని ఎండీ సూచించారు. గతేడాది హైదరాబాద్ లో భూగర్భ జలాలు క్షీణించడం వల్ల ట్యాంకర్ల డిమాండ్ ఏర్పడిందన్నారు. కానీ భవిష్యత్తులో ఇలాంటివి పునావృతం కాకుండా ఉండేందుకు ప్రజలంతా తమ ప్రాంగణాల్లో ఇంకుడు గుంతలు నిర్మించుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఇంకుడు గుంతల వల్ల భూగర్భ జలాలు పెరిగి.. తద్వారా నీటికి ఇబ్బందులు ఉండవన్నారు.

ఈడీ మయాంక్ మిట్టల్ మాట్లాడుతూ..లి ఒక నగర శుభ్రత, దాని మురుగునీటి నిర్వహణపైనే ఆధారపడి ఉంటుందన్నారు. జలమండలి ఎంత పెద్ద ప్రాజెక్టులు చేపట్టినా.. క్షేత్ర స్థాయిలో నిత్యం చేసే తాగునీటి సరఫరా, మురుగు నీటి నిర్వహణనే ప్రజలంతా గమనిస్తారన్నారు. దానిపైనే మన పనితీరు అంచనా వేస్తారని చెప్పారు. అటు ఇంకుడు గుంతల నిర్మాణం కూడా ముఖ్యమని ఈడీ తెలిపారు. ఇంకుడు గుంతలు నిర్మించుకోవడం ద్వారా భూగర్భ జలాల స్థాయులు పెంచి, ట్యాంకర్ల డిమాండ్ తగ్గించవచ్చని వివరించారు. ఈ స్పెషల్ డ్రైవ్ విజయం అంతా క్షేత్ర స్థాయి సిబ్బంది, అధికారులపై ఆధారపడి ఉందని అభిప్రాయపడ్డారు.అనంతరం సీవరేజ్ పై ఈఎన్సీ, రెవెన్యూ డైరక్టర్ వీఎల్ ప్రవీణ్ కుమార్, ఇంకుడు గుంతల నిర్మాణంపై ప్రత్యేక అధికారి జాల సత్యనారాయణ పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇచ్చారు. ఈ 90 రోజుల్లో సీవరేజ్ సమస్యల్ని పరిష్కరించడానికి చేపట్టాల్సిన చర్యలు, అవలంబించాల్సిన పద్ధతులు, ఇంకుడు గుంతల నిర్మాణాలు, వాటి ప్రాధాన్యం, నిర్మించుకునే విధానం తదితర అంశాలపై వివరించారు.

అంతకుముందు కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూల మాలలతో నివాళులు అర్పించారు.

ఈ కార్యక్రమంలో టెక్నికల్ డైరక్టర్ రవి కుమార్, డైరెక్టర్ ఆపరేషన్స్ -2 స్వామి, పర్సనల్ డైరక్టర్ సుదర్శన్, డైరెక్టర్ ఆపరేషన్స్ -1 విజయరావు, సీజీఎంలు, జీఎంలు, డీజీఎంలు, మేనేజర్లు, సిబ్బంది పాల్గొన్నారు.



## ఆరాధన టీవీ పురస్కారాల ప్రదానం ...



ముషీరాబాద్,మేజర్న్యూస్ : ఆరాధన సంస్థ వ్యవస్థాపకులు ,జర్నలిస్టు లోకం కృష్ణయ్య ఆధ్వర్యలో ఆరాధన 30వ టీవీ పురస్కారాల ప్రదానం త్యాగరాయగానసభలో ఘనంగా జరిగింది. శ్రీరామరాజు శ్రీనివాస్ సౌజన్యాన్ని అందించారు. జస్టిస్ బి.శేష శయనారెడ్డి, రేలంగి నరసింహారావు, చిల్లా రాజశేఖర్రెడ్డి, జి.హనుమంతరావు,పి.ఉమర్ ఖాన్,ఇనుగాల యుగేందర్రెడ్డి, విశ్వశ్రీ గుదిబండి వెంకటరెడ్డి, లంక లక్ష్మీనారాయణ, నిర్మలాప్రభాకర్, రేణుకా ప్రభాకర్ - అతిథులుగా పాల్గొన్నారు. జీ.ఆర్.గిరిరాజు, ఎంఎ హమీద్,జీవీజీ శంకర్లు అవార్డు కమిటీ సభ్యులుగా ఉన్నారు 33మంది ప్రతిభావంతులకు టీవీ పురస్కారాలు ప్రదానం చేసారు..ఆరాధన జీవిత సాఫల్య పురస్కార గ్రహీతలు వీరే-దీప్తి,దేవికారెడ్డి,శాంతి దిలీప్, జి.మహేశ్కుమార్, మేకారామకృష్ణ, సీఎస్ప్రసాద్, సాయిసుప్రియలు జీవిత సాఫల్య పురస్కారాలను అందుకున్నారు. ఈ సందర్భంగా సినీ సంగీత విభావరితో పాటు లక్ష్మీవైష్ణవి కూచిపూడి నృత్యం సమ్మోహనంగా సాగింది..మోహన్క్రిష్ణ ,రమణాచారి వ్యాఖ్యానం అందించారు. ఈ కార్యక్రమాన్ని లోకం కృష్ణయ్య నిర్వహించారు.

## అభివృద్ధి పనులను నాణ్యత ప్రమాణాలతో చేపట్టాలి

**కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్**



మియాపూర్,మేజర్ న్యూస్ : మియాపూర్ డివిజన్ పరిధిలోని జయప్రకాష్ నారాయణ నగర్ కాలనీలో నూతనంగా చేపడుతున్న సీసీ రోడ్డు పనులను జిహెచ్ఎంసి అధికారులు, స్థానిక నాయకులు కాలనీ వాసులతో కలసి కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్ పరిశీలించారు.ఈ సంధర్భంగా వారు మాట్లాడుతూ కాలనీలో మౌళికవసతులు కల్పించడమే ప్రధాన ధ్యేయంగా ముందుకు సాగుతున్నామని సీసీ రోడ్ల వంటి అభివృద్ధి పనులను నాణ్యత ప్రమాణాలతో చేపట్టాలని, కాలనీ ప్రజలకు అందుబాటులో ఉంటూ రోడ్లు డ్రైనేజి,మంచినీటి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని, ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ సహకారంతో డివిజన్ పరిధిలో మంజూరైన అభివృధి పనులను పూర్తి చేసి ప్రజలకు విడతల వారిగా అందుబాటులోకి తీసుకువచ్చేల కృషి చేస్తామని కార్పొరేటర్ శ్రీకాంత్ తెలియజేశారు.ఈ కార్యక్రమంలో జిహెచ్ఎంసి ఏ,ఈ పవన్ కుమార్, వర్క్ ఇన్స్పెక్టర్ నవీన్ స్థానిక నాయకులు మహేశ్వర్ రెడ్డి, జితేందర్, కాలనీ వాసులు రామాంజనేయరెడ్డి,రాఘవరావు, అశోక్ సంపత్ రెడ్డి, మాణిక్ రెడ్డి వేంకటేశ్వర శర్మ , బస్వేశ్వరావు శ్రీనివాసరావు పాల్గొన్నారు.

## పద్మశాలి టౌన్ షిప్‌లో ఘనంగా కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతి వేడుకలు



కాప్రా,మేజర్ న్యూస్..అచార్య శ్రీకొండా లక్ష్మణ్ బాపూజీ 109వ జయంతి వేడుకలు శుక్రవారం భావనాబుషి కో-ఆపరేటివ్ హౌస్ బిల్డింగ్ కార్యాలయంలో అధ్యక్షులు సీత ఆంజనేయులు బాపూజీ విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు అతినగరం సుదేశ్,కార్యదర్శి పున్నరమేష్,కోశాదికారి అవ్వారు రామకృష్ణ,కార్యవర్గ సభ్యులు వీడెం సుదర్శన్ ,కర్నాటీ నాగభూషణం,గుర్రం విశ్వేశ్వర్ రావు,కోట యాదగిరి,మహిళ కార్యవర్గ సభ్యురాలు గజం మల్లేశ్వరి,వసుధ,దమ్మాయిగూడ వార్డు మెంబర్లు,మేడ్చల్ జిల్లా పద్మశాలి సంఘం అధ్యక్షులు,పద్మశాలి టౌన్ షిప్ కాలనీ వాసులు పాల్గొన్నారు,

# పరిసరాల పరిశుభ్రతకు ప్రజల సహకారం అవశ్యం



## డాక్టర్ కె.మంజుల, మల్కాజిగిరి సర్కిల్ ఉప వైద్యాధికారిణి

మౌలాలి, మేజర్ న్యూస్: పరిసరాల పరిశుభ్రతకు జీహెచ్ఎంసీ సిబ్బంది తీసుకుంటున్న చర్యలతో పాటుగా ప్రజల సహకారం అవశ్యమని మల్కాజిగిరి సర్కిల్ ఉప వైద్యాధికారిణి డాక్టర్ కె.మంజుల అన్నారు. స్వచ్ఛతా హై సేవ కార్యక్రమంలో భాగంగా శుక్రవారం మల్కాజిగిరి సర్కిల్ శానిటేషన్ విభాగం ఆధ్వర్యంలో మౌలాలి కమాన్ వద్ద నిర్వహించిన "మానవ హారం" కార్యక్రమంలో ఆమె పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ..అర్బన్ డెవలప్మెంట్ మంత్రిత్వ శాఖ ఆదేశాల మేరకు ఈ నెల 17 వ తేది నుండి అక్టోబర్ 2 మహాత్మాగాంధీ జయంతి వరకు భారతదేశ వ్యాప్తంగా స్వచ్ఛతా హీ సేవ కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు చెప్పారు. ఇందులో భాగం గానే ప్రతి రోజు వివిధ కార్యక్రమాలు చేపడు తున్నట్టు తెలిపారు. ఈ సందర్భంగా ఆమె విద్యార్థులకు స్వచ్ఛత గురించి వివరించారు. మలేరియా, డెంగీ, అంటు వ్యాధులు, వ్యాధు లకు దరి చేరకుండా తీసుకోవాల్సిన జాగ్రత్త లను వివరించారు. వ్యక్తిగత, కుటుంబ సభ్యుల పరిశుభ్రత, నివాసిత, పాఠశాల పరిసరాల పరిశుభ్రతపై ఆమె అవగాహన కల్పించా రు. విద్యార్థిని విద్యార్థులు పరిసరాల పరిశుభ్ర త విషయంలో ఎప్పటికప్పుడు మరింత అప్ర మత్తంగా ఉండాలని సూచించారు. వర్షాలకు వచ్చే అంటు వ్యాధులు నుండి మీరు జాగ్రత్త గా ఉంటూ, ఇంటికి వెళ్లిన తర్వాత మీ తల్లి దండ్రులు, మిత్రులకు పరిసరాల పరిశుభ్రతపై మరింత అవగాహన కల్పించాలన్నారు.ప్రతి ఇంటిలోని చెత్తను స్వచ్ఛ ఆటో టిప్పర్ కార్మికుడికి ఇవ్వాలని, ఇది అందరి బాధ్యత అన్నారు. మీ ఇంటికి వచ్చి చెత్తను తీసుకుని వెళ్ళే ఆటో టిప్పర్ డ్రైవర్ కు జీవనోపాదికై ప్రతి నెల రూ100/ఇవ్వాలని కోరారు. సర్కిల్ పరిధిలోని అనేక ప్రాంతాలల్లో బహిరంగ చెత్త కేంద్రాలు ఉన్నాయని వాటిని పూర్తిగా తొలగించుటకు చర్యలు తీసుకుంటున్నామన్నారు. ప్రజలకు వివిధ రకాలుగా అవగాహన కల్పిస్తున్నామన్నారు. అనేక ప్రాంతాలల్లో శానిటరీ సూపర్ వైజర్స్ ఆధ్వర్యంలో గోడపై రాతలు, అవగాహనా సదస్సులు, ర్యాలీలు తదితర కార్యక్రమాలు నిర్వహించడం జరుగు తుందన్నారు. దీనికి ప్రజల నుంచి మంచి స్పందన వచ్చిందని చెప్పారు. సుమారు 75 ప్రదేశాలలో బహిరంగ చెత్త వేసే ప్రాంతాలను గుర్తించి అక్కడ పూర్తిగా చెత్త పడకుండా చర్యలు తీసుకున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో శానిటరీ ఎస్ఐలు శ్రీనివాస్, నాగరాజు, ఎస్ఎఫ్ఏలు శ్రీనివాస్ గౌడ్, అంజయ్య, మనీషా, ఎస్ జే అజయ్, బీఆర్ఎస్ నాయకులు ఇబ్రహీం, బాలికల రెసిడెన్సియల్ మైనారిటీ పాఠశాల, జిల్లా పరిషత్ పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థిని విద్యార్థులు 400 మంది పాల్గొన్నారు.

## హైదర్‌నగర్‌లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నుండి ఇండియన్ నేషనల్ మెమరీ ఛాంపియన్ షిప్ 2024కి ఎంపికైన విద్యార్థులు



సోమాజిగూడ/మేజర్ న్యూస్: హైదర్‌నగర్‌లోని జిల్లా పరిషత్ ఉన్నతపాఠశాల నుంచి ఐదు గురు విద్యార్థులు అక్టోబర్ 20వ తేదీన హైదరాబాద్‌లో జరిగే 15వ ఇండియన్ నేషనల్ మెమరీ ఛాంపియన్‌షిప్‌లో పాల్గొనేందుకు ఎంపిక య్యారు.ఈ సంధ్బంగా జూబీ హిల్స్ లో ఏర్పాటు చేసిన సమావేశంలో ఇండియన్ మెమరీ స్పోర్ట్స్ కౌన్సిల్ నుండి ఛాంపియన్‌షిప్‌ల చీఫ్ ఇన్‌చార్జ్‌గా ఉన్న డా .పి. శ్రీనివాస్ కుమార్ మాట్లాడుతూ తనే స్వయంగా హైదర్ నగర్‌లోని పాఠశాల కు వెళ్లి జ్ఞాపకశక్తిపై సెమినార్ నిర్వహించి, ప్రతిభ కనబరిచిన విద్యార్థులకి ఎన్నికలను నిర్వహించి ఎంపిక చెయ్యడం జరిగిందన్నారు.ఎంపిక ప్రక్రియలో విద్యార్థులు అసాధారణ ప్రతిభ కనబరిచారని, ఈ విద్యార్థులు సరైన ప్రోత్సాహంతో జాతీయ మరియు ప్రపంచ ఛాంపియన్‌షిప్‌లలో పోటీ పడగలరని ఆయన తెలిపారు.ఎంపికైన ఈ ఐదుగురు విద్యార్థులకు ఛాంపియన్‌షిప్ రుసుమును విరల్ పే సెల్స్ ప్రైవేట్ లిమిటెడ్ స్పాన్సర్ చేయడం జరిగిందన్నారు. మెమరీ స్పోర్ట్ గురించి తెలుసుకున్న వెంటనే తన పాఠశాలలో ప్రోత్సహించిన. పాఠశాల ప్రధానోపాధ్యాయుడు కే. సాయి కుమార్ కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

పాఠశాల ప్రిన్సిపల్ అయిన కే.సాయికుమార్ మాట్లాడుతూ, తమ పాఠశాల నుండి ఐదుగురు విద్యార్థులు ఇండియన్ నేషనల్ మెమరీ ఛాంపియన్‌షిప్ 2024కి ఎంపిక కావడం తమకు చాలా గర్వంగా ఉందన్నారు.

## ప్రజా పోరాట యోధుడు కొండా లక్ష్మణ్ బాపూజీ -కార్పొరేటర్ మాధవరం రోజా దేవి రంగారావు



కూకట్ పల్లి మేజర్ న్యూస్ :శేరిలింగంపల్లి నియోజకవర్గం ఆల్విన్ కాలనీ డివిజన్ ఎల్లమ్మ బండ కొండా లక్ష్మణ్ బాపూజీ విగ్రహం దగ్గర స్వాతంత్ర సమరయోధుడు రాజకీయవేత్త తెలంగాణ తొలిదశ ఉద్యమకారుడు అనన్య దేశభక్తుడు కొండా లక్ష్మణ్ బాపూజీ గ 109 వా జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా స్థానిక నాయకులు కార్యకర్తలతో కలిసి వివేకానంద నగర్ డివిజన్ కార్పొరేటర్ మాధవరం రోజా దేవి రంగారావు కొండా లక్ష్మణ్ బాపూజీ పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ కొండా లక్ష్మణ్ బాపూజీ బడుగు బలహీన వాళ్ల కోసం తన జీవితాంతం పోరాటం చేశాడని గుర్తు చేశారు. అలాగే తెలంగాణ కోసం తను ఎనలేని పోరాటం చేశారని, పదవి ప్రాంతమా అని ఎంచుకోవలసి వచ్చినప్పుడు తెలంగాణ వైపే నిలిచారన్నారు. తెలంగాణ ఉద్యమానికి తన జీవితం త్యాగం చేసిన త్యాగశీలి అని కొనియాడారు. భావితరాలు వారిని ఆదర్శంగా తీసుకొని ముందుకు నడవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ,ఎర్రబెల్లి సతీష్ రావు, నిమ్మల సంతోష్ రావు, జగదీష్ గౌడ్, ,వేముల ఆంజ నేయులు, పర్వతాల సతీష్ కుమార్, కొండలరావు, ప్రవీణ్, విక్రమ్, రమేష్ రావు, రమణారెడ్డి, రవీందర్ రావు, సాయి, బాబు, వెంకట్ రెడ్డి, శ్రీనివాస్, జగన్, హరీష్, రవి, రాము, ఎల్లేష్, రవి, మాధవి రెడ్డి, లక్ష్మీకాంతమ్మ తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ జెండా అజెండా పేద ప్రజల కోసం రాష్ట్ర అభివృద్ధి కోసమే



కూకట్ పల్లి మేజర్ న్యూస్ :కాంగ్రెస్ పార్టీ జెండా అజెండా పేద ప్రజల కోసం రాష్ట్ర అభివృద్ధి కోసమే తప్ప ఏ ఒక్క నాయకుడి ప్రయోజనాల కోసం కాదని కూకట్ పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బండి రమేష్ గారు పేర్కొన్నారు. కూకట్ పల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ గా నియమితులైన పుష్పారెడ్డి శుక్రవారం బండి రమేష్ సమక్షంలో అధికారి సత్యనారాయణచే భరత్ నగర్ కూరగాయల మార్కెట్లో పదవీ బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా రమేష్ మాట్లాడుతూ సీఎం రేవంత్ రెడ్డి సంపద సృష్టించడం, పేద ప్రజలకు పంచడం, రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపించడం కోసం ప్రతిరోజు 18 గంటల పాటు శ్రమిస్తున్నారన్నారు. కాంగ్రెస్ పార్టీ కోసం కష్టించి పనిచేసే ప్రతి ఒక్కరికి పదవులు లభిస్తాయని ఎవరూ నిరుత్సాహానికి గురికా వద్దన్నారు.హైడ్రా మీద తప్పుడు ప్రచారాలు చేస్తున్నారని, తమ హయాంలోనే కుంటలు నాళాలు కబ్జా కు గురయ్యాయని మర్చిపోయి పేద ప్రజల పేరుతో వారిని రెచ్చగొట్టి వారి మాటలను దాక్కుంటున్నారని రమేష్ తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. భవిష్యత్ తరాలకు సాగునీరు ఉండాలంటే తప్పనిసరిగా చెరువుల సంరక్షణ తప్పనిసరి అని ఆయన గుర్తు చేశారు. నియోజకవర్గ పరిధిలోని సమస్యలను తన దృష్టికి తీసుకురావచ్చని తాను 24 గంటలు అందుబాటులో ఉంటానని ఆయన పేర్కొన్నారు. చైర్మన్ పుష్ప రెడ్డి వైస్ చైర్మన్ ప్రకాష్ ముదిరాజ్, కమిటీ డైరెక్టర్లను ఆయన అభినందించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు, కార్యకర్తలు, మహిళ నాయకురాలు తదితరులు పాల్గొన్నారు.

## జిహెచ్ఎంసి స్టడీ టూర్‌లో చాలా నేర్చుకున్నాం : కార్పొరేటర్ డా. సురేఖ ఓం ప్రకాష్ భీశ్వ



హిమాయత్ నగర్, మేజర్ న్యూస్ : జిహెచ్ఎంసి కార్పొరేటర్ల స్టడీ టూర్ లో భాగంగా మేయర్ గద్వాల విజయలక్ష్మితో కలిసి ఉత్తర ప్రదేశ్ రాష్ట్రాన్ని సందర్శించిన తాము అక్కడి మునిసిపాలిటీలను సందర్శించి చాలా విషయాలను నేర్చుకున్నామని కార్పొరేటర్ డాక్టర్ సురేఖ ఓ ప్రకాష్ అన్నారు. ఆ రాష్ట్ర ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ తమతో 40 నిమిషాలు మాట్లాడారని తెలిపారు. ఈ సందర్భంగా ఓకల్ ఫర్ లోకల్ అనే పేరు తో వారి జిల్లాలలో తయారు చేయబడిన వస్తువులను తమకు బహుమతులుగా ఇచ్చారని చెప్పారు. లక్నో మరియు ఇండోర్ మున్సి పాలిటీలను వీక్షించామని తెలిపారు. లక్నో మున్సిపాలిటీ కమిషనర్ ఇంద్రజిత్ సింగ్, ఇండోర్ మేయర్ పుష్యమిత్ర భార్గవులతో మాట్లాడి పారిశుద్ధ్యం విషయంలో కొత్త విధానాలను, ప్రతిపాదిత నిర్ణయాలను క్షుణ్ణంగా తెలుసుకున్నామని వివరించారు. ఈ విధానాలతో జిహెచ్ఎంసి లో చెత్త లేకుండా, మురికి నీరు ప్రవహించకుండా, రెవెన్యూ ఉపాధిక ప్రణాళికలను సమగ్రంగా అమలుపరిచేందుకు అవకాశం కలుగుతుందని అన్నారు. నగర అభివృద్ధి విషయంలో రాజకీయాలకు అతీతంగా బిజెపి కార్పొరేటర్లు మేయర్ కు సహకరిస్తామని ఆమె పేర్కొన్నారు.

## డ్రైనేజీ సమస్య శాశ్వత పరిష్కారానికి చర్యలు : కార్పొరేటర్ వై.ప్రేమ్ కుమార్



మౌలాలి,,మేజర్ న్యూస్ డ్రైనేజీ సమస్య శాశ్వత పరిష్కారానికి తగిన చర్యలు తీసుకుంటునని ఈస్ట్ఆనంద్ బాగ్ డివిజన్ కార్పొరేటర్ వై. ప్రేమ్ కుమార్ అన్నారు. శుక్రవారం డివిజన్ పరిధి లోని తిరుమల నగర్ లో 9 లక్షల రూపాయల అంచనా వ్యయంతో నూతనంగా చేపడు తున్న అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనులను ఆయన లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ...ప్రజా సమస్యల పరిష్కారానికి తన శాయశక్తులా కృషి చేస్తున్నట్లు తెలిపారు. ముఖ్యంగా మురికివాడలు , కాలనీలలో మౌలిక వసతుల కల్పనే తన ఏకైక ధ్యేయమని స్పష్టం చేశారు. మీ కాలనీలలో ఏమైనా సమస్యలు ఉంటే వెంటనే తన దృష్టికి తీసుకుని రావాలని, తగిన నిధులు తీసుకుని వచ్చి ఆయా సదుపాయాలు కల్పిస్తానని కార్పొరేటర్ ప్రేమ్ కుమార్ తెలిపారు.ఈ కార్యక్రమంలో వాటర్ వర్క్స్ మేనేజర్ నవీన్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు బాబు, సత్యనారాయణ, సంపత్ రావు, తిరుమల్ నగర్ అసోసియేషన్ సభ్యులు నర్సింగ్ రావు, బాబురావు, రత్నం, రాము, మాధవన్, అంజయ్య, వెంకట్, జగన్నాథం, గంగ రాజు, ఉమ, పద్మ తదితరులు పాల్గొన్నారు

## ఘనంగా కొండా లక్ష్మణ్ బాపూజీ 109వ జయంతి వేడుకలు



హైదరాబాద్ మేజర్ న్యూస్ :ప్రముఖ స్వాతంత్ర సమరయోధులు, తెలంగాణ ఉద్యమ నాయకుడు కొండా లక్ష్మణ్ బాపూజీ 109వ జయంతి సందర్భంగా శుక్రవారం చాంద్రాయణగుట్ట నర్సిపూల్ బాగ్ లోని జిహెచ్ఎంసి చార్మినార్ జోన్ జోనల్ కార్యాలయంలో జోనల్ ఏ యం సీ రాజారావు, యూ బీ డి డిప్యూటీ డైరెక్టర్ అమీనా బీ లు అయన చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఉద్యోగులు, సిబ్బంది పాల్గొన్నారు.

# మాంగళ్య షాపింగ్ మాల్ ప్రారంభం



హైదరాబాద్, మేజర్ న్యూస్( సిటీ ప్రతినిధి): హైదరాబాద్ నార్సింగి లో మాంగళ్య షాపింగ్ మాల్ 21వ స్టోర్ ను సినీ నటి సంయుక్త మీనన్ శుక్రవారం జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా నటి సంయుక్త మినన్ మాట్లాడుతూ, తెలుగు రాష్ట్రాల్లో అధునాతన కలెక్షన్స్ తో నిత్య నూతన వెరైటీ లతో అతిపెద్ద షాపింగ్ మాల్ గా మాంగళ్య అవతరించిందని అన్నారు. ఈ స్టోర్ ను నార్సింగి లో తను ప్రారంభించడం ఆనందంగా ఉందని చెప్పారు. పట్టు, ఫ్యాన్సీ,కంచి,ధర్మవరం, ఉప్పాడ పట్టు చీరలతో పాటు,అధునాతన కలెక్షన్స్ అందుబాటులో ఉన్నాయని అన్నారు. కిడ్స్, ఎత్నిక్ వెర్ మెన్స్ అండ్ ఉమెన్స్ వివాహాది శుభకార్యములకు ధరించే ప్రత్యేక వస్త్ర ప్రపంచం మాంగళ్య షాపింగ్ మాల్ అని పేర్కొన్నారు. ఈ సందర్భంగా సంయుక్త మీనన్ షాపింగ్ మాల్ లోని పట్టు, ఫాన్సీ సెక్షన్లు ఎత్నిక్ వెర్ లేడీస్ జెంట్స్ కిడ్స్ వెర్ అంతా చూసి ఈ ప్రాంత వాసులు దసరా షాపింగ్ మాంగళ్య లో చేయాలని అన్నారు. షాపింగ్ మాల్ డైరెక్టర్లు పి. ఎన్. మూర్తి, కాసం నమశ్శివాయ, కాసం మల్లికార్జున్,కాసం కేదారినాథ్, కాసం శివప్రసాద్, పుల్లూరు అరుణ్ కుమార్ మాట్లాడుతూ ,తెలుగు రాష్ట్రాల్లో గత 12 సంవత్సరాలుగా ప్రజల మన్ననలు పొందుతూ ఇప్పటికి 21 స్టోర్ లు ప్రారంభించాం అన్నారు. ఈ ఆదివారం హైదరాబాద్ నగరంలో మణికొండ లో ప్రారంభించబోతున్నాం,త్వరలో కర్ణాటక రాష్ట్రంలో కూడా మా స్టోర్లను విస్తరించబోతున్నాం అని చెప్పారు. మా వస్త్రాలను ఎల్లప్పుడూ ఆదరిస్తున్న తెలుగు రాష్ట్రాల ప్రజలకు కృతజ్ఞతలు అని పేర్కొన్నారు. అధునాతన ఫ్యాషన్ డిజైన్లను అందించడానికి ప్రధాన కారణం మా సొంత మగ్గాలపై తయారు చేయడంతో వినియోగదారులకు తక్కువ రేటుకే

## సందడి చేసిన సినీనటి సంయుక్త మీనన్





నాణ్యమైన వస్త్రాలను అందిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాసం ఫణి, కాసం సాయి కృష్ణ, కాసం ధీరజ్, డాక్టర్ కాసం ప్రీతం,తొడుపునూరి అరుణ్ కుమార్, కార్తీక్, విశాల్,వరుణ్ పాల్గొన్నారు సినీనటి సంయుక్త మీనన్ ను చూడడానికి అభిమానులు, పరిసర ప్రాంత యువతి, యువకులు బారులు తీరారు. యువతి యువకుల కేరింతలతో షాపింగ్ మాల్ ప్రాంతంలో పండగ వాతావరణం నెలకొంది. సంయుక్త మీనన్ అభిమానులను చూసి సందడి చేసింది.

# గుంతల బస్టాండ్..!



హయత్ నగర్, మేజర్ న్యూస్ః అవును గుంత బస్టాండే మరి.. హయత్ నగర్ బస్టాండ్‌ను ఇప్పుడు ఇలా కూడా పిలుస్తున్నారు. ఇటీవల కురిసిన వర్షాలకు బస్టాండ్ ఆవరణ అంతా గుంతలుగా మారిపోయింది. విజయవాడ హైవేను ఆనుకుని వున్న ఈ బస్టాండ్ వద్ద ప్రయాణికులు నిత్యం వేళ సంఖ్యలో వస్తుండడంతో రద్దీ ఎక్కువగా ఉంటుంది. కానీ, ఈ బస్టాండ్ వద్ద గుంతలు ఏర్పడి, బురద మయంగా మారడంతో వారు నిలబడేందుకు కూడా ఇబ్బంది కరంగా మారింది. గుంతల్లో బస్సులు వెళ్లేందుకు సమయం పడుతుండడంతో వెనుక వచ్చే వస్సులు నిలపాల్సి వస్తుంది. దీంతో బస్సులు ప్రధాన రహదారి వరకు ఆగిపోయి ట్రాఫిక్‌జామ్ అవుతున్నది. ఇప్పటికే పలుమార్లు అధికారుల దృష్టికి ఇదే విషయాన్ని తీసుకువెళ్లినా తాత్కాలికంగా మరమ్మతులు చేపడుతుండడంతో సమస్య మళ్లీ ఏర్పడుతోంది. ఇప్పటికైనా ఉన్నతాధికారులు గుంతలు ఏర్పడి, బురదమయమైన బస్టాండ్ ఆవరణకు శాశ్వత పరిష్కారం చూపించాలని ప్రజలు, ప్రయాణికులు కోరుతున్నారు.

## జర చూడండి డూప్యూటీ కమిషనర్ జయంత్ గారు




మలక్పేట్,మేజర్ న్యూస్ :చార్మినార్ జోన్ మలక్పేట్ కన్సిట్యూన్సీ లో డూప్యూటీ కమీషనర్ ఆఫీస్ లో పరిస్థితి 10-30కు ఉండవలసిన జిహెచ్ఎంసి ప్రభుత్వ ఉద్యోగులు 12-12-30 వరకు వస్తున్నారని ఇంకా కొంతమంది మధ్యాహ్నం లంచ్ చేసుకొని వస్తున్నారని, డిప్యూటీ కమిషనర్ ఆఫీస్ కి సంబంధించిన,మలక్పేట్ సర్కిల్ %అశీ% 6.(ఏసీపీ ఆఫీస్), ఇంజినిరింగ్ సెక్షన్, హెల్త్ సెక్షన్, హార్టీ సెక్షన్, ucd ఆఫీసుల ప్రభుత్వ ఉద్యోగులు కూడా ఎప్పుడు వస్తారో ?ఎప్పుడు పోతారో ? తెలియని పరిస్థితి ఉందని, అసలు డిప్యూటీ కమిషనర్ ఎప్పుడు వస్తారో? ఎప్పుడు పోతారో తెలియని పరిస్థితి ఉందని మలక్పేట్ ప్రజలు అనడం జరుగుతుంది. మలక్పేట్ లో రెండు ఫ్లోర్ పర్మిషన్ తీసుకొని 5-6-ఫ్లోర్లు, ఇల్లీగల్ తొవ్వు కుంటే ఆ ఇల్లీగల్ బిల్డింగ్ ల గురించి కంప్లైంట్ ఇస్తే చేస్తాం, చూద్దామని రెస్పాన్స్ లేకుండా మాట్లాడుతారని, ఎవరైనా R. T. I. ACT లో బిల్డింగ్ పర్మిషన్ ఆర్డర్ కాపీ డిప్యూటీ కమిషనర్ గారికి కంప్లైంట్ ఇచ్చి 30 రోజుల తర్వాత అడిగితే ఎసిపి కి చెప్తా పోయి తీసుకోండి అని సమాధానం ఇస్తారని, డిప్యూటీ కమిషనర్ గారికి R. T. I. ACT లో కంప్లీట్ ఇస్తే డిప్యూటీ కమిషనర్ సమాధానం ఇవ్వాలని ఏ సి పి దగ్గర పంపవలసిన అవసరం ఏముంది? అని మలక్పేట్ ప్రజలు అనడం జరుగుతుంది.ఇల్లీగల్ బిల్డింగ్ ల మీద కంప్లైంట్ ఇచ్చిన, R. T. I ACT లో సమాధానం అడుగుతే రెస్పాన్స్ లేకుండా మాట్లాడుతారని, అసలు పట్టించుకోరని, కిందిస్థాయి అధికారులు చెప్పినట్లు వింటారని, డిప్యూటీ కమిషనర్ హెూదాలో సొంత డిసిషన్లు తీసుకోరని మలక్పేట్ ప్రజలు అనడం జరుగుతుంది. వ్యక్తిగతంగా డిప్యూటీ కమిషనర్ జయంత్ గారు బెస్ట్ మనిషి అని, లంచాలు తీసుకునే అలవాటు లేదని, కింది స్థాయి అధికారులను ఎప్పుడు కూడా ఇబ్బంది పెట్టలేదని, ప్రభుత్వ ఉద్యోగులు ప్రజలు అనడం జరుగుతుంది. కింది స్థాయి ఉద్యోగుల తరపునుండి డిప్యూటీ కమిషనర్ జయంతి గారికి చెడ్డ పేరు వస్తుందని చాలామంది అనడం జరిగింది. డిప్యూటీ కమిషనర్ ఆఫీసులో జిహెచ్ఎంసి ప్రభుత్వ ఉద్యోగుల కన్న ప్రైవేట్ వ్యక్తులదే పై చేయి అని,ప్రభుత్వ సిస్టంల మీద ప్రైవేట్ వ్యక్తులు వ్యాపారంగా మార్చుకున్నారని, ప్రభుత్వ ఉద్యోగులు ఏమన్నా అంటే మలక్పేట్ కాన్స్టెన్సీ కు సంబంధించిన పెద్ద లీడర్ పేరు చెప్పడానికి భయపడుతూ, ఆ పెద్ద లీడర్ పేరు చెప్పి భయపెట్టుతుంటారని, లేకుంటే ట్రాన్స్ఫర్ చేపిస్తారని ఈ విధంగా భయపెట్టిస్తుంటారని కొంతమంది ఉద్యోగులు అనడం జరిగింది. ఒక పార్టీకి సంబంధించిన లీడర్ల హడావుడి ఎక్కువ అని ప్రజలు అనడం జరిగింది. ఇప్పటికైనా మలక్పేట్ జిహెచ్ఎంసి డిప్యూటీ కమిషనర్ జయంత్ గారు కఠినంగా వ్యవహరించాలని ప్రజలు కోరడం జరుగుతుంది. చార్మినార్ జోన్ జోనల్ కమిషనర్ వెంకన్న గారు వారంలో 2-3 సార్లు వస్తే పరిస్థితులు ఈ విధంగా ఉండవు కదా ? అని ప్రజలు అనడం జరిగింది.

( మలక్పేట్ ఏరియా సూర్య దినపత్రిక విలేఖరి నయీమ్)

# శేరిలింగంపల్లి అభివృద్ధికి నిధులు మంజూరు చేయాలి



శేరిలింగంపల్లి,మేజర్ న్యూస్ : శేరిలింగంపల్లి జోనల్ కార్యాలయంలో జోనల్ కమిషనర్ ఉపేందర్ రెడ్డి ని శుక్రవారం పీఏసీ చైర్మన్,ఎమ్మెల్యే అరికపూడి గాంధీ మర్యాదపూర్వకంగా కలిశారు. శేరిలింగంపల్లి నియోజకవర్గంలో నెలకొన్న పలు సమస్యలు మరియు చేపట్టవలసిన పలు అభివృద్ధి పనులపై కార్పొరేటర్లు రాగం నాగేందర్ యాదవ్, ఉప్పలపాటి శ్రీకాంత్ లతో కలిసి సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గాంధీ మాట్లాడుతూ శేరిలింగంపల్లి నియోజకవర్గంలో అభివృద్ధి పనులకు నిధులు కేటాయించాలని, పెండింగ్ లో ఉన్న పనులు త్వరితగతిన పూర్తయ్యేలా అధికారులకు ఆదేశాలు ఇవ్వాలనిఅన్నారు. అసంపూర్తిగా మిగిలిపోయిన పనులు త్వరితగతిన పూర్తయ్యేలా చూడాలని ఎమ్మెల్యే గాంధీ జోనల్ కమిషనర్ ను

### జోనల్ కమిషనర్‌తో పీఏసీ చైర్మన్,ఎమ్మెల్యే అరికపూడి గాంధీ భేటీ

కోరారు. అదేవిధంగా మంజీర పైప్ లైన్ రోడ్డు నిర్మాణం పనులు వెంటనే చేపట్టాలని, శ్రీదేవి థియేటర్ నుండి అమిన్ పూర్ రోడ్డు విస్తరణ పనులు త్వరితగతిన చేపట్టాలని, పాపిరెడ్డి కాలనీ నుండి జోనల్ కార్యలయంకు కలిపే లింక్ రోడ్డు పనులు త్వరితగతిన చేపట్టి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని, గంగారాం హనుమాన్ దేవాలయం ప్రధాన రహదారి నుండి అపర్ణ వరకు లింక్ రోడ్డు పనులు త్వరితగతిన ప్రారంభంయ్యేలా చూడలాని అన్నారు. ప్రజఅవసరాల దృష్ట్యా లింక్ రోడ్ల పనులు త్వరితగతిన పూర్తి అయ్యేలా చూడాలని ,కూడలి ల సుందరి కరణ చేపట్టాలని, గుర్రపు డెక్కను వెంటనే తొలగించాలని, చెరువుల సుందరికరణ, పార్క్ లు అభివృద్ధి చేపట్టాలని, స్మశాన వాటికల ను అభివృద్ధి చేయాలని జోనల్ కమీషనర్ ను ఎమ్మెల్యే గాంధీ కోరారు. వర్షాల వలన దెబ్బతిన్న రోడ్ల ను వెంటనే పునరుద్ధరించాలని,కాలనీలలో అన్ని రకాల మౌలిక వసతుల కల్పనకు కృషి చేయాలని, రోడ్ల మరమ్మత్తులు చేపట్టాలని, పారిశుధ్య నిర్వహణ పై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని, కాలనీలలో పేరుకుపోయిన చెత్త చెదరాం, మట్టి కుప్పలను వెంటనే తొలగించేలా సంబంధిత అధికారులకు ఆదేశాలు ఇవ్వాలని ఎమ్మెల్యే గాంధీ జోనల్ కమిషనర్ ఉపేందర్ రెడ్డి దృష్టికి తెచ్చారు. పై అంశాల పై జోనల్ కమిషనర్ ఉపేందర్ రెడ్డి సానుకూలంగా స్పందించారు. ఈ కార్యక్రమంలో రఘునాథ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# గాంధీ భవన్ మెట్రో స్టేషన్‌కు కేర్స్ హాస్పిటల్స్ గాంధీ భవన్ మెట్రో రైలు స్టేషన్‌గా నామకరణ

అబిడ్స్ జోన్ ఇన్‌ఛార్జ్,మేజర్‌న్యూస్ః గాంధీ భవన్ మెట్రో స్టేషన్ పేరును కేర్ హాస్పిటల్స్ గాంధీ భవన్ మెట్రో రైలు స్టేషన్‌గా నామకరణం చేయడం జరిగిందని కేర్ ఆసుపత్రి సి.ఈ.ఓ. జసదీప సింగ్ తెలిపారు. ఈ మేరకు శుక్రవారం మెట్రో స్టేషన్‌లో కేర్ ఆసుపత్రి తరపున ఫస్ట్ ఏయిడ్ సెంటర్‌ను ఆయన లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆసుపత్రి సి.ఈ.ఓ.జసదీప్ సింగ్,సి.ఓ.ఓ. డా. సమీలు మాట్లాడుతూ సంయుక్త భాగస్వామ్యంలో ఇప్పుడు మెట్రో స్టేషన్‌లో మా స్పెషాలిటీ హెల్త్ కేర్ సెంటర్‌ను ప్రారంభించడంవల్ల అత్యవసర చికిత్స అవసరమైన మెట్రో ప్రయాణికులకు ఈ కొత్త సౌకర్యం ప్రథమ చికిత్స కేంద్రంగా పనిచేస్తుందని వారు చెప్పారు. అత్యవసర క్లినిక్‌ను సంప్రదించిన రోగి పరిస్థితినిబట్టి, అవసరాన్నిబట్టి రోగిని సమీపంలోని ఆరోగ్య సంరక్షణ సదుపాయంకు తరలించడం జరుగుతుందన్నారు. ఈ సౌకర్యం ప్రాణపాయస్థితిలో ఉన్న రోగికి గోల్డన్ అవర్‌లోనే అవసరమైన ప్రథమ చికిత్సను అందజేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో ఆసుపత్రి చీఫ్ సేల్స్ అండ్ మార్కెటింగ్



ఆఫీసర్ శ్రీశలభ్‌డాంగ్,ఇతర విశిష్ట అతిథులు,ప్రముఖులు తదితరులు పాల్గొన్నారు.

# వారం రోజుల్లో తెలంగాణలో మళ్లీ అడ్డదారుల్లో బ్యాక్‌లాగ్ ద్యోగాల భర్తీకి సన్నాహాలు!



సోమాజిగూడ/మేజర్ న్యూస్:తెలంగాణలో మళ్ళీ అడ్డదారిలో బ్యక్ లాగ్ ఉద్యోగాల భర్తీ కి ప్రస్తుత కాంగ్రెస్ పార్టీ పని చేస్తుందనీ ఆరోపిస్తూ సోమాజిగూడ ప్రెస్ క్లబ్లో మీడియా సమావేశం నిర్వహించారు తెలంగాణ నిరుద్యోగ రక్షణ జెఏసి ఛైర్మన్ డా. మహిపాల్ యాదవ్. సమావేశంలో ఆయన మాట్లాడుతూ గత ప్రభుత్వంలో అడ్డదారుల్లో బ్యాక్ లాగ్ ఉద్యోగాలు భర్తీ చేసి అనేక తప్పిదాలు చేశారని, ఆ బాటలోనే ఈ ప్రభుత్వంలో ఉన్న కొంత మంది అధికారులు వారం రోజుల్లో మళ్లీ అడ్డదారుల్లో గుట్టుచప్పుడు కాకుండా తెలంగాణ రాష్ట్రంలోని అన్ని జిల్లాలో మున్సిపల్ ఇరిగేషన్ రెవెన్యూ తదితర శాఖలో బ్యాక్లాగ్ ఉద్యోగాల భర్తీకి సిద్ధపడుతున్నట్టు డా. మహిపాల్ యాదవ్ ఆరోపించారు. సమావేశం లో ఆయన తమ డిమాండ్ల ను ప్రభుత్వం ముందు ఉంచుతూ గతంలో అడ్డదారీలో బ్యాక్లాగ్ జాబులు నియమించబడ్డ వాళ్లని తొలగించాలనీ,బ్యాక్లాగ్ జాబులు అక్రమంగా నియమించిన వాళ్లను కఠినంగా శిక్షించాలనీ కోరారు. అంతే కాకుండా అర్హులైన వారిని బ్యాక్లాగ్ జాబులో నియమించడం తో పాటు ప్రధానంగా వారం రోజుల్లో మళ్లీ అడ్డదారులు బ్యాక్లాగ్ ఉద్యోగాల భర్తీ చేయాలనుకుంటున్న అధికారులను గుర్తించి వారిని అడ్డుకోవాలి, హెచ్చరించాలన్నారు.అడ్డదారుల్లో బ్యాక్లాగ్ జాబు కొనాలి అనుకుంటే డబ్బులు పోతాయనీ, జాబులు పోతాయనీ గుర్తుంచుకోవాలని హితవు పలికారు. జైలుకు వెళ్తారని ప్రభుత్వం గట్టిగా హెచ్చరికలు చేయాలని తెలంగాణ నిరుద్యోగ రక్షణ జేఏసీ చైర్మన్ డా. మహిపాల్ యాదవ్ అన్నారు... తెలంగాణలో గత ప్రభుత్వంలో కూడా అడ్డదారిలో బ్యాక్లాగ్ ఉద్యోగాలు నిర్మల్ మున్సిపల్ లో ఏకంగా 44 పోస్టులు భర్తీ చేయడం జరిగిందనీ అందులో కొన్నిటిని బంధుప్రీతితో, కొన్నిటిని వేలం వేసి అమ్ముకున్నారనీ ఆరోపించారు. ఒక్కో జాబుకు 16 లక్షలకు కు పైగా వసూలు చేసినట్టు మహిపాల్ యాదవ్ ఆరోపించారు.గతంలో కెసిఆర్ సామాజిక వర్గానికి సంబంధించిన సరితారావుకు తెలంగాణ జెన్కోలో ఏఈ ఎగ్జామ్ రాయకుండానే ఆమెకు ఏఈ పోస్టు సీఎండీ ప్రభాకర్ రావు ఇచ్చిన సంగతిని ఈ సందర్భంగా ఆయన గుర్తు చేశారు. ఇప్పటికైనా ఈ ప్రభుత్వం దొడ్డి దారిన జరిగే బ్యాక్లాగ్ నియమాకులను అడ్డుకోవాలని తెలంగాణ నిరుద్యోగ రక్షణ జెఏసి పక్షనా డిమాండ్ చేశారు.

ఈ సమావేశం లో నిరుద్యోగ యువత విష్ణు కిషోర్, శ్రావ్య, ఏ. నరేష్, డియస్సీ అభ్యర్థుల నాయకుడు బండారి సురేష్ , డప్పిస్ట్ సురేష్ బాబు, సామాజికవేత్త అశోక్, వ్యాపారవేత్త రాజేష్, చీమల జగదీష్ యాదవ్, ఓయూ నిరుద్యోగులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# వండర్‌లాలో రెండు కొత్త రైడ్‌లు, హైపర్‌వర్స్ , జి-ఫాల్‌లను ప్రారంభించిన నటుడు నాగ చైతన్య



హైదరాబాద్ మేజర్ న్యూస్ : భారతదేశంలోని అతిపెద్ద అమ్యూజ్మెంట్ పార్క్ చైన్లలో ఒకటైన వండర్‌లా హాలిడేస్ లిమిటెడ్, ఈరోజు వండర్‌లా హైదరాబాద్‌లో రెండు ఉత్సాహపూరితమైన కొత్త ఆకర్షణలు -హైపర్‌వర్స్ మరియు జి -ఫాల్ ను ఆవిష్కరించింది. ఇది అత్యాధునిక సాంకేతికతను హృదయాన్ని కదిలించే సాహసంతో మిళితం చేస్తుంది. ఈ రైడ్‌లను సెప్టెంబర్ 27న ప్రముఖ సినీ నటుడు నాగ చైతన్య అరుణ్ కె చిట్టిలపిల్లి (మేనేజింగ్ డైరెక్టర్), ధీరన్ చౌదరి (సిఓఓ), మరియు మధు సూధన్ గుత్తా (పార్క్ హెడ్, వండర్‌లా హైదరాబాద్)తో కలిసి ప్రారంభించారు. ఈ హై-టెక్, అడ్రినలిన్-పంపింగ్ అనుభవాలు ఊహ యొక్క సరిహద్దులను మరింత విస్తృతం చేస్తాయి, సాటిలేని వినోదాన్ని అందించడానికి మరియు సందర్శకుల అనుభవాన్ని పెంచడానికి వండర్‌లా యొక్క నిబద్ధతను బలపరుస్తాయి. జి-ఫాల్, ఒక ఎత్తైన ఫ్రీ-ఫాల్ రైడ్, 40 మీటర్ల ఎత్తులో ఉంటుంది. వృత్తాకార గుండ్రంగా చుట్టూ కూర్చున్న 12 మంది రైడర్‌లతో, ఇది ఉద్విగ్నమైన రీతిలో , అధిక-థ్రిల్ పంచుతూ పడిపోతున్నట్లుగా వుండి , ఇది అడ్రినలిన్ ప్రేమికులకు తప్పనిసరిగా పొందాలనే అనుభూతిని అందిస్తుంది. ఈ సందర్భంగా వండర్‌లా హాలిడేస్ మేనేజింగ్ డైరెక్టర్ అరుణ్ కె. చిట్టిలపిల్లి మాట్లాడుతూ , “వండర్‌లా వద్ద , మేము వినోదవంతంగా ఉత్తేజకరమైన మరియు విప్లవాత్మకమైన అనుభవాలను సృష్టించడం అనే వినోదం యొక్క సరిహద్దులను అధిగమించటానికి అంకితభావంతో ఉన్నాము. కొత్త రైడ్, హైపర్‌వర్స్, లీనమయ్యే సాంకేతికత యొక్క భవిష్యత్తుకు ఒక సాహసోపేతమైన ముందడుగును సూచిస్తుంది, అద్భుతమైన రీతిలో ఊహాశక్తితో ఆవిష్కరణను మిళితం చేస్తుంది. జి -ఫాల్ విషయానికొస్తే, ఇది అసాధారణమైన థ్రిల్స్ విభాగంలోకి మా సరికొత్త ప్రయాణం, వినూత్న అనుభవాలను సొంతం చేసుకోవాలని సాహసించే వారందరికీ మరపురాని అనుభవాలను అందిస్తుంది. ప్రతి ఒక్కరూ వచ్చి ఈ సంచలనాత్మక ఆకర్షణలను ప్రత్యక్షంగా అనుభవించడం చూడటం కోసం ఇక మేము వేచి ఉండలేము. మేము మా అన్ని పార్కులలో కొత్త ఆవిష్కరణలు మరియు మరింత ఉత్తేజకరమైన అనుభవాలను జోడిస్తాము” అని అన్నారు. ఈ ప్రారంభోత్సవ కార్యక్రమానికి విచ్చేసిన ప్రముఖ నటుడు మరియు ముఖ్య అతిథి నాగ చైతన్య తన సంతోషాన్ని వ్యక్తం చేస్తూ, “ఈ అద్భుతమైన ఆకర్షణలను వండర్‌లా హైదరాబాద్‌లో ప్రారంభించడంను , నేను నిజంగా గౌరవంగా భావిస్తున్నాను. నా పని మరియు వ్యక్తిగత జీవితంలో కొత్త అనుభవాలను అన్వేషించడంలో వర్ధిల్లుతున్న వ్యక్తిగా, ప్రధాన గ్లోబల్ పార్కులతో సమానంగా భారతదేశానికి ప్రపంచ స్థాయి రైడ్‌లను వండర్‌లా ఎలా తీసుకువస్తోందో చూడటం చాలా థ్రిల్లింగ్‌గా ఉంది. విఆర్ -ఆధారిత అనుభవాల కోసం పెరుగుతున్న అంతర్జాతీయ ధోరణులతో సమానంగా లీనమయ్యే వినోదం అందించటంలో వండర్లా అగ్రగామిగా ఉంది. ఈ రైడ్‌లు కేవలం థ్రిల్స్ గురించి మాత్రమే కాదు-మనం వినోదం మరియు సాహసాలను ఎలా అనుభవిస్తామో వాటిని సమూలంగా మారుస్తున్నాయి. ప్రతి ఒక్కరూ ఈ సంచలనాత్మక రైడ్ లతో లీనమై , మరచిపోలేని జ్ఞాపకాలను సొంతం చేసుకుంటారని ఆశిస్తున్నాను” అని అన్నారు.

# అనలిటికా అనకాన్ ఇండియా, ఇండియా ల్యాబ్ ఎక్స్ పో, ఫార్మా ప్రో ప్యాక్ ఎక్‌పో 2024 ప్రారంభం



హైదరాబాద్ మేజర్ న్యూస్ : అనలిటికా అనకాన్ ఇండియా, ఇండియా లాబ్ ఎక్స్పో మరియు ఫార్మా ప్రో ప్యాక్ ఎక్స్పో 2024 ని హైటెక్స్ ఎక్సిబిషన్ కేంద్రంలో తెలంగాణ ఐటీ శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు .ఈ కార్యక్రమానికి మెస్సె మూంచెన్ ఇండియా సీఈఓ భూపిందర్ సింగ్, ఐపీఎంఎంఏ అధ్యక్షుడు హర్షిత్ షా, ఫార్మెక్సిల్ ఛైర్మన్ డాక్టర్ ఎస్వీ వీరమని హాజరయ్యారు. ఈ సందర్భంగా శ్రీధర్ బాబు మాట్లాడుతూ ఫార్మా ఉత్పత్తుల రంగంలో, ఫార్మా సంబంధిత పరిశోధన, రూపకల్పనలో భారత్ ప్రాధాన్యత “సూక్ష్మ, చిన్న, మధ్య తరహా పరిశ్రమల రంగం అభివృద్ధికై తెలంగాణ ప్రభుత్వం కట్టుబడి ఉంది. దానికోసం ఎంతగానో కృషి చేస్తుంది. ఫార్మాస్యూటికల్స్, లైఫ్ సైన్సెస్ రంగాలకు మంచి వనరులు ఏర్పాటు చేసేందుకు నిత్యం కృషి చేస్తోంది. అభివృద్ధికి ఎంఎస్ఎంఈల వృద్ధి ఎంతగానో అవసరం. మన దేశంలోని సంస్థలు ప్రపంచ దేశాలతో పోటీ పడేలా, స్వతహాగా సంస్థలు అభివృద్ధి చెందేలా వాతావరణాన్ని సృష్టించడానికి కట్టుబడి ఉన్నాం.దాదాపు 500కుపైగా ఎగ్జిబిటర్లు, 7000కు పైగా ఉత్పత్తులు, 120కిపైగా కొత్త ఉత్పత్తుల ఆవిష్కరణతో ఈ ఏడాది కార్యక్రమం శాస్త్రీయ, ప్రయోగశాల మరియు ఫార్మా రంగాలలో భారతదేశ వృద్ధిని మరింత పెంపొందించడంలో కీలకంగా మారింది. భారత ఫార్మా రంగ ప్రతిష్ఠాత్మక లక్ష్యాలను. ప్రపంచ ఔషధ ఉత్పత్తిలో భారత్ ప్రస్తుతం 35 శాతం సహకారం చేస్తుండగా రానున్న రోజుల్లో అది 50 శాతానికి చేరు పెరుగుతుందని సూక్ష్మ, చిన్న, మధ్య తరహా పరిశ్రమల రంగం అభివృద్ధికై తెలంగాణ ప్రభుత్వం కట్టుబడి ఉంది. దానికోసం ఎంతగానో కృషి చేస్తుంది. ఫార్మాస్యూటికల్స్, లైఫ్ సైన్సెస్ రంగాలకు మంచి వనరులు ఏర్పాటు చేసేందుకు నిత్యం కృషి చేస్తోంది. అభివృద్ధికి ఎంఎస్ఎంఈల వృద్ధి ఎంతగానో అవసరం. మన దేశంలోని సంస్థలు ప్రపంచ దేశాలతో పోటీ పడేలా, స్వతహాగా సంస్థలు అభివృద్ధి చెందేలా వాతావరణాన్ని సృష్టించడానికి కట్టుబడి ఉన్నాం. పారిశ్రామిక మౌళిక సదుపాయాల అభివృద్ధిలో భాగంగా జీనోవ్ వ్యాలీ నాలుగో దశ వంటి ప్రత్యేక జోన్ల వృద్ధి దీని ద్వారా లైఫ్ సైన్సెస్ రంగంలో తెలంగాణ అగ్రగామిగా నిలుస్తుందని. ఈ రంగం ప్రపంచ విస్తరణలో తెలంగాణ బలమైన భాగస్వామిగా ఉందని ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ లో మరియు ప్రపంచ లైఫ్ సైన్సెస్ వాల్యూ చైన్ లో తెలంగాణ ఒక ముఖ్యమైన ప్రదేశంగా ఉండేందుకూ కట్టుబడి ఉందని అని అన్నారు.



# బజాజ్ ఫిన్‌సర్వ్ వాయనాడ్ ల్యాండ్‌స్లైడ్ రిలీఫ్‌కు రూ. 2 కోట్లు విరాళం



హైదరాబాద్, మేజర్ న్యూస్: బజాజ్ ఫిన్‌సర్వ్ వాయనాడ్‌లో ఇటీవల జరిగిన కొండచరియలు మరియు వరదల వల్ల ప్రభావితమైన వారికి మద్దతుగా రూ. 2 కోట్లు విరాళం ప్రకటించింది. కంపెనీ చీఫ్ ఎకనామిస్ట్ డాక్టర్ ఎన్ శ్రీనివాసరావు కేరళ స్టేట్ డిజాస్టర్ మిటిగేషన్ ఫండ్‌కు విరాళం అందించారు. బజాజ్ ఫిన్‌సర్వ్ వాయనాడ్‌లో ప్రభావితమైన కస్టమర్‌ల క్లెయిమ్‌లను వేగవంతం చేస్తుంది. అంతేకాకుండా, బజాజ్ ఫైనాన్స్ వాయనాడ్‌కు చెందిన కస్టమర్‌ల కోసం అన్ని రుణ చెల్లింపులపై మారటోరియం ప్రకటించింది.డాక్టర్ శ్రీనివాసరావు మాట్లాడుతూ,మా సామాజిక ప్రభావ కార్యక్రమాలు సమాజంలోని అత్యంత ముఖ్యమైన అవసరాలను తీర్చడంపై దృష్టి సారించాయి. వాయనాడ్‌లో కొండచరియలు విరిగిపడటం వల్ల నివాసితుల ఇళ్లు, జీవితాలు మరియు జీవనోపాధి పోయింది. మా విరాళం ప్రభావితమైన వారికి అర్థవంతమైన సహాయాన్ని అందించగలమని మేము ఆశిస్తున్నామని అన్నారు.

# నారాయణ పాఠశాలలో గ్రాండ్ పేరెంట్స్ డే



హైదరాబాద్ మేజర్ న్యూస్ : నారాయణ పాఠశాలలో గ్రాండ్ పేరెంట్స్ డే వేడుకలను ఘనంగా నిర్వహించారు అమ్మమ్మలు నాయనమ్మలు తాతయ్యలు మనుమలు మనుమరాలకు ఉన్న సంబంధం గూర్చి నాటి ఉమ్మడి కుటుంబాలు కనుమరుగై పోతున్న బంధాల గూర్చి నేటి పిల్లలకు వివరిస్తూ గ్రాండ్ పేరెంటు కు స్వాగతం పుడుతు మనవళ్ళు, మనవరాళ్ళతో ఆట పాటలతో వారి చిన్న నాటిట్. జ్ఞా పకాలము గుర్తు చేసుకున్నారు.ఈ కారవాక్రమానికి ముఖ్య అతిథిలుగా ఎ.జ్. ఎం. మేమంబర్ ఆర్. ఎన్.డి హజరయ్యారు. ఆర్ ఐ %×% రవి ప్రసాద్, ఆర్ ఎన్ డి మహేశ్వరి, కో ఆర్డినేటర్ గాయత్రీ ఏ ఓ కిరణ్ తదితరులు పాల్గొన్నారు వీరందరికి పాఠశాల ప్రిన్సిపల్ అనిల్ కుమార్,, వైస్ ప్రిన్సిపల్ సౌమ్య మేడమ్ అభినందనలు తెలియడేసారు.

# ఇంటీరియర్ స్టూడియోని ప్రారంభించిన ఫర్బిషి



హైదరాబాద్ మేజర్ న్యూస్: జూబ్లీహిల్స్‌లో లగ్జరీ మరియు ఆధునికత రెండింటినీ మిళితం చేసే సరికొత్త ఇంటీరియర్ డెస్టినేషన్ గా ఫర్బిషి తమ తమ వినూత్నమైన ఎక్సపీరియెన్స్ కేంద్రం ప్రారంభించింది. మాడ్యులర్ కిచెన్‌లు మరియు వార్డ్‌రోబ్‌లు, కస్టమ్ ఫర్నిచర్ మరియు సాఫ్ట్ ఫర్నిషింగ్‌లు, అనుకూలమైన రీతిలో చెక్కిన రాతి పలకలు మరియు మరిన్నింటిని ప్రదర్శించే ఈ ప్రత్యేకమైన ఎక్స్‌పీరియన్స్ సెంటర్ హైదరాబాద్‌లోని ఫర్బిషి యొక్క మొదటి ఇంటీరియర్ స్టూడియో గా ప్రారంభించింది.

స్పర్శ మరియు అనుభూతి యొక్క ప్రత్యక్ష అనుభవాన్ని ఫర్బిషి అందించటంతో పాటుగా మీ కలల గృహాలను పునర్నిర్వచించటానికి మరియు మార్కెట్ లో అనుకూల ఫినిషెస్ మరియు మెటీరియల్‌ల గురించి లోతైన అవగాహనను అందిస్తుంది. అలాగే ఈ అనుభవ కేంద్రం సృజనాత్మకతను ప్రేరేపించడానికి రూపొందించబడింది. ఉత్పత్తుల యొక్క విలాసవంతమైన నాణ్యతను “టచ్ అండ్ ఫీల్” తో ప్రత్యక్షంగా అనుభవాలు పొందడానికి వినియోగదారులకు ప్రత్యేకమైన అవకాశాన్ని అందిస్తుంది. ఈ సందర్భంగా

ఫర్బిషి వ్యవస్థాపకులు మేనేజింగ్ డైరెక్టర్ తేజస్విని పి మాట్లాడుతూ “హైదరాబాద్‌లో మా భౌతిక కార్యకలాపాలు పరిచయం చేస్తున్నందుకు మేము సంతోషిస్తున్నాము. మా లక్ష్యం కేవలం ఇంటి ఇంటీరియర్స్ కంటే ఎక్కువ అందించడమే. మేము మార్కెట్‌లోని అత్యుత్తమ నాణ్యత కలిగిన మెటీరియల్‌తో ఏ పరిమాణంలో ఉన్నా సరే, మీ ఇంటికి ప్రత్యేకమైన ఇంటీరియర్‌లను అందించే అనుభవాన్ని సృష్టించాలనుకుంటున్నాము. బెస్పోక్ ఇంటీరియర్‌ల కోసం మేము సమగ్రమైన సేవలను అందించే సంస్థగా గుర్తించబడడంలో ఎటువంటి సందేహం లేకుండా మేమే డిజైన్ చేసి తీర్చిదిద్దుతుంటాము” అని అన్నారు.

# వండర్‌లా హైదరాబాద్ వద్ద భావితరపు థ్రిల్స్‌ను ఆవిష్కరించిన నటుడు నాగ చైతన్య



హైదరాబాద్, మేజర్ న్యూస్: భారతదేశంలోని అతిపెద్ద అమ్యూజ్మెంట్ పార్క్ చైన్లలో ఒకటైన వండర్‌లా హాలిడేస్ లిమిటెడ్, ఈరోజు వండర్‌లా హైదరాబాద్‌లో రెండు ఉత్సాహపూరితమైన కొత్త ఆకర్షణలు –హైపర్‌వర్స్, జి –ఫాల్ ను ఆవిష్కరించింది. ఇది అత్యాధునిక సాంకేతికతను హృదయాన్ని కదిలించే సాహసంతో మిళితం చేస్తుంది. ఈ రైడ్‌లను సెప్టెంబర్ 27న ప్రముఖ సినీ నటుడు నాగ చైతన్య, అరుణ్ కె చిట్టిలపిల్లి (మేనేజింగ్ డైరెక్టర్), ధీరన్ చౌదరి (సిఓఓ), మరియు మధు సూధన్ గుత్తా (పార్క్ హెడ్, వండర్‌లా హైదరాబాద్)తో కలిసి ప్రారంభించారు. ఈ హై–టెక్, అడ్రినలిన్–పంపింగ్ అనుభవాలు ఊహ యొక్క సరిహద్దులను మరింత విస్తృతం చేస్తాయి, సాటిలేని వినోదాన్ని అందించడానికి, సందర్శకుల అనుభవాన్ని పెంచడానికి వండర్‌లా యొక్క నిబద్ధతను బలపరుస్తాయి.

జి–ఫాల్, ఒక ఎత్తైన ఫ్రీ–ఫాల్ రైడ్, 40 మీటర్ల ఎత్తులో ఉంటుంది. వృత్తాకార గుండ్రంగా చుట్టూ కూర్చున్న 12 మంది రైడర్‌లతో, ఇది ఉద్విగ్నమైన రీతిలో , అధిక–థ్రిల్ పంచుతూ పడిపోతున్నట్లుగా వుండి , ఇది అడ్రినలిన్ ప్రేమికులకు తప్పనిసరిగా పొందాలనే అనుభూతిని అందిస్తుంది.

హైపర్‌వర్స్, అత్యాధునిక మెటావర్స్ 3డి థియేటర్ అనుభవాన్ని అందిస్తుంది, లీనమయ్యే రీతిలో 5 నిమిషాల వీక్షణ కోసం సెషన్‌కు 30 మందికి పైగా వ్యక్తులకు వీక్షణ వసతి కల్పిస్తుంది. 8కె హై–రిజల్యూషన్ డిస్‌ప్లే, 360డిగ్రీ సరౌండ్ సౌండ్ మరియు 270డిగ్రీ లైట్, షాడో డిజైన్‌ను కలిగి ఉంటుంది. , ఇది అద్భుతమైన 3డి విజువల్స్‌తో ఉత్కంఠభరితమైన రీతిలో ఎగిరే దృశ్యాలలోకి అతిథులను తీసుకుని వెళ్తుంది. ఈ ఉత్కంఠభరితమైన, పూర్తిగా లీనమయ్యే మెటావర్స్ జర్నీ ఫ్యూచరిస్టిక్ వండర్‌లా హాలిడేస్ ను పునర్నిర్వచిస్తుందని భావన. ఈ నూతన రైడ్ కోసం ఇటీవలనే తమ ఇన్‌స్టాగ్రామ్ హ్యాండిల్‌లో కొత్త రైడ్, జి –ఫాల్ కోసం ముందుగా నామకరణ పోటీని నిర్వహించింది. ఇది అనేక సృజనాత్మక సూచనలను ఆకర్షించినప్పటికీ "జి –ఫాల్" ఎక్కువ మంది ఎంపిక చేసిన పేరుగా నిలిచింది. ఈ సందర్భంగా వండర్‌లా హాలిడేస్ మేనేజింగ్ డైరెక్టర్ అరుణ్ కె. చిట్టిలపిల్లి మాట్లాడుతూ , "వండర్‌లా వద్ద , మేము వినోదవంతంగా ఉత్తేజకరమైన మరియు విప్లవాత్మకమైన అనుభవాలను సృష్టించడం అనే వినోదం యొక్క సరిహద్దులను అధిగమించటానికి అంకితభావంతో ఉన్నాము. కొత్త రైడ్, హైపర్‌వర్స్, లీనమయ్యే సాంకేతికత యొక్క భవిష్యత్తుకు ఒక సాహసోపేతమైన ముందడుగును సూచిస్తుంది. ప్రతి ఒక్కరూ ఈ సంచలనాత్మక రైడ్ లతో లీనమై , మరచిపోలేని జ్ఞాపకాలను సొంతం చేసుకుంటారని ఆశిస్తున్నాను" అని అన్నారు.

వండర్‌లా సందర్శకులను ఆన్‌లైన్ పోర్టల్ ద్వారా ముందుగానే తమ ఎంట్రీ టిక్కెట్‌లను బుక్ చేసుకోమని ప్రోత్సహిస్తుంది లేదా కస్టమర్‌లు తమ సందర్శన రోజున నేరుగా పార్క్ కౌంటర్‌ల నుండి టిక్కెట్‌లను కొనుగోలు చేయవచ్చు. మరిన్ని వివరాల కోసం హైదరాబాద్ పార్క్‌ను : 084 146 76333 లేదా o91 91000 63636 వద్ద సంప్రదించవచ్చు.

వండర్‌లా హాలిడేస్ లిమిటెడ్ గురించి భారతదేశపు అతిపెద్ద మరియు ప్రీమియర్ అమ్యూజ్‌మెంట్ పార్క్ ఆపరేటర్, వండర్‌లా హాలిడేస్ లిమిటెడ్. ఇది అగ్రశ్రేణి వినోదం మరియు వినూత్న ఆకర్షణలకు ప్రసిద్ధి చెందింది. ఈ కంపెనీ కొచ్చి, బెంగళూరు, హైదరాబాద్ మరియు భువనేశ్వర్‌లలో నాలుగు ప్రపంచ స్థాయి అమ్యూజ్మెంట్ పార్క్ లను నిర్వహిస్తోంది.

# ఒమేగా హాస్పిటల్స్‌లో బయోనిక్ గోల్డ్ ఇంప్లాంట్‌తో పార్షియల్ మోకాలి రీసర్ఫేసింగ్

హైదరాబాద్, మేజర్ న్యూస్: మోకాలి మార్పిడి అనేది ప్రపంచవ్యాప్తంగా అత్యంత సాధారణ , విజయవంతమైన శస్త్రచికిత్సలలో ఒకటి, ఆర్థరైటిస్ తో బాధ పడుతున్న మధ్య వయస్కుల నుండి వృద్ధుల వరకు ఇది ఒక వరం లాంటిది. మోకాలి కీలు మూడు కంపార్ట్మెంట్లను కలిగి ఉంటుంది, మధ్యస్థ (లోపలి) కంపార్ట్మెంట్ ఆర్థరైటిస్తో ఎక్కువగా ప్రభావితమవుతుంది , పూర్తి మోకాలి మార్పిడి అత్యంత సులభమైనాదే అయినప్పటికీ కొన్ని సందర్భాలలో ఎముక ఎక్కువ కోతకు గురవ్వడం , లిగమెంట్లు సైతం దెబ్బతినే అవకాశం ఉంది .గచ్చిబౌలిలోని ఒమేగా హాస్పిటల్లో ఆర్థోపెడిక్స్ క్లినికల్ డైరెక్టర్ డాక్టర్ ఆదిత్య కపూర్ తెలుగు రాష్ట్రాల్లోనే తొలిసారిగా బయోనిక్ గోల్డ్ ఇంప్లాంట్ ను ఉపయోగించి మోకాలి పాక్షిక రీసర్ఫేసింగ్ను విజయవంతంగా నిర్వహించారు. ఈ ఇంప్లాంట్ టైటానియం, నియోబియం, నైట్రైడ్ తో పాటు యాంటీ ఆక్సిడెంట్ పాలిథిలిన్ కలిగి ఉంటుంది దీని ద్వారా శరీరం లోహ అలెర్జీ కి గురి కాకుండా కాపాడుతుంది. ఒక సంవత్సరం క్రితం స్ట్రోక్ బారిన పడి కోలుకున్న 62 సంవత్సరాల మహిళ కు డాక్టర్ ఆదిత్య కపూర్ విజయవంతగా పాక్షిక మోకాలి మార్పిడి శస్త్రచికత్సను నిర్వహించారు, మోకాలి కీలు యొక్క ప్రభావిత కంపార్ట్మెంట్ను మాత్రమే రీప్లేస్ మెంట్ చెయ్యడం జరిగిందన్నారు అదే రోజు ఆమెను నడిపించామని ఆయన అన్నారు. చిన్న కోత ద్వారా సర్జరీ నిర్వహించడం వలన ఆమె వేగంగా కోలుకోవడం,అతి తక్కువ బ్లడ్ లాస్ తో



పాటు మరుసటి రోజు హాస్పిటల్ నుండి డిశ్చార్జ్ చెయ్యడం జరిగిందని డాక్టర్ ఆదిత్య కపూర్ వివరించారు . శరీరంలో మెటల్ అలెర్జీలను అరికట్టాలనే ముఖ్య ఉద్దేశం తో ఈ బయోనిక్ గోల్డ్ ఇంప్లాంట్ ను తరయారుచేశారని ఇది ఇతర వైద్య సమస్యలతో బాధపడుతున్న రోగులకు ఎంతో ఉపయోగపడుతుందని ఆయన అన్నారు.

# హైదరాబాద్‌లో డిసెంబర్ 15న హెచ్‌సిఎల్ సైక్లోతాన్




హైదరాబాద్ మేజర్ న్యూస్ : హెచ్ సి ఎల్ బృందం, ఒక ప్రముఖ ప్రపంచ సమ్మేళనం రాబోయే హెచ్ సి ఎల్ సైక్లోతాన్ యొక్క సైకిలింగ్ ప్రియులను మరియు స్థానిక సంఘాలను హైదరాబాద్ నగరం లో ప్రకటించాయి. తెలంగాణా లో దీని రాక తో హైదరాబాద్ యొక్క మొదటి ఎడిషన్ లో మొదటి హెచ్ సి ఎల్ సైక్లోతాన్. గతం లో జరిగిన నోయిడా మరియు చెన్నై లో దీని ముందు ఎడిషన్ ల గొప్ప విజయంవంతంగా ముగిసాయి. అది 7500 మంది సైకిల్ వినియోగదారుల భాగస్వామ్యాన్ని చూసింది. హెచ్ సి ఎల్ సైక్లోతాన్ అనేది తెలంగాణా ప్రభుత్వం యొక్క భాగస్వామ్యం తో ఏర్పాటు చేయబడినది మరియు అది డిసెంబర్ 15, 2024 లో ఇండియన్ ఫెడరేషన్ సైక్లింగ్ యొక్క సహకారం తో ఏర్పాటు చేయబడినది. రూ. 33.6 లక్షల బహుమతిని భారతదేశం అంతటా సైక్లింగ్ రేసుల్లో అత్యధికంగా అందిస్తారు. రిజిస్ట్రేషన్ లు నవంబర్ 30, 2024 వరకు తెరిచి ఉంటాయి. ఆసక్తి ఉన్న వారు హెచ్ సి ఎల్ . కామ్ ని సందర్శించి సమాచారాన్ని తెలుసుకోవచ్చు. హెచ్ సీఎల్ గ్రూప్ అసోసియేట్ వైస్ ప్రెసిడెంట్, బ్రాండ్ హెడ్ రజత్ చందోలియా, సైక్లింగ్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా వైస్ ప్రెసిడెంట్ పి.మల్లారెడ్డి కూడా ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా తెలంగాణా ప్రభుత్వం యొక్క ఐ మరియు సి మరియు ఐ టి ఈ సి విభాగం యొక్క ప్రత్యేక చీఫ్ సెక్రెటరీ, ఐ ఏ ఎస్ జయేష్ రంజన్ ,ఆమో హెచ్ సి ఎల్ బృంద బ్రాండ్ అధికారి మరియు సహ వైస్ ప్రెసిడెంట్ రజత్ ఛందోలియా, సైకిలింగ్ ఫెడరేషన్ యొక్క వైస్ ప్రెసిడెంట్ పి మల్లా రెడ్డి లు మాట్లాడుతూ హెచ్ సి ఎల్ సైక్లోతాన్ యొక్క ముఖ్య ఉద్దేశం మీ గేర్ ని మార్చుకొనుట, అనేది సైకిలింగ్ యొక్క మార్పు శక్తిని మెరుగుపరుస్తూ వ్యక్తుల బాగోగుల మీద మరియు పర్యావరణ నిలకడ మీద సానుకూల దృక్పదాన్ని ఏర్పరుస్తాయి. భాగస్వామ్యం మూడు విభాగాలలో జరుగుతుంది: నైపుణ్యం ఉన్నవారు , అమచ్యూర్ లు మరియు గ్రీన్ రైడ్ ని అందించేవారు గా ఉంటారు. హైదరాబాద్ లో సైకిలింగ్ మీద సానుకూల దృక్పదమ్ తో పాటు ఈ పరుగుతున్న వాడుక తో పౌరు మౌలిక సదుపాయాలు కూడా క్రమంగా విస్తరిస్తున్నాయి. సైక్లింగ్ ను సుస్థిర రవాణా సాధనంగా ప్రోత్సహించడంలో నగరం గణనీయమైన పురోగతి సాధించింది, మొట్టమొదటి సోలార్–రూఫ్ సైక్లింగ్ ట్రాక్ తో కొత్త బెంచ్ మార్క్ ను ఏర్పాటు చేసింది. ఆరోగ్యకరమైన జీవనశైలి మరియు మరింత స్థిరమైన వాతావరణం కోసం సైక్లింగ్ను స్వీకరించడానికి ప్రజలను ప్రోత్సహించే హెచ్సిఎల్ సైక్లోథాన్ హైదరాబాద్కు రావడం ప్రశంసనీయమైన చొరవ. భద్రత, సుస్థిరత మరియు చురుకైన జీవనంపై దృష్టి సారించడం, సైక్లింగ్ కోసం హైదరాబాద్ ను ఒక మోడల్ నగరంగా మార్చాలనే మా విజన్ కు ఇది సరిగ్గా సరిపోతుంది అని అన్నారు.

# నేటి నుంచి ఐఐఎఫ్ఎల్ ఫినాన్స్‌లో 1శాతం వడ్డీ రేటు

హైదరాబాద్, మేజర్‌న్యూస్: ఐఐఎఫ్ఎల్ ఫినాన్స్ అనేది భారత దేశంలో అగ్రనాన్ బ్యాంకింగ్ ఫినాన్స్ సంస్థ. అది బుధవారం సెప్టెంబర్ 25 నుంచి సెప్టెంబర్ 30,2024 గోల్డ్ లోన్ మేళాని ఆంధ్రప్రదేశ్, తెలంగాణలలో ప్రకటించనున్నది. ఈ వ్యవధిలో వినియోగదారులకు బంగారు రుణాలను నెలకు 1శాతం వడ్డీ రేటును సున్నా ప్రోసెసింగ్ చార్జ్‌తో బంగారు రుణాలను పొందే అవకాశం ఉంది (ఎన్ఐఎల్ పిఎఫ్). ఈసందర్భంగా ఐఐఎఫ్ఎల్ ఫినాన్స్ బంగారు రుణాల అధిపతి సౌరభ్‌కుమార్ మాట్లాడుతూ ఆర్థిక అవసరాల ఊహించని విధంగా ఉత్పన్నమవుతాయని తాము అర్థం చేసుకున్నామన్నారు. ఈసమయాల్లో తమ వినియోగదారులకు మద్దతు ఇవ్వడానికి తాము ఇక్కడ ఉన్నామన్నారు. ఈ గోల్డ్ లోన్ మేళా అందుబాటులో ఉన్న ఆర్థిక పరిష్కారాలను అందించడంలో కొనసాగుతున్న తమ నిబద్ధతను ప్రతిబింబిస్తుందన్నారు. తమ బృందాలు వినియోగదారులకు వారి అవసరాలకు సహాయపడటానికి సిద్ధంగా ఉన్నాయన్నారు. వారి ఆర్థిక ప్రయాణాలను విశ్వాసం, సులభంగా నావిగేట్ చేయడానికి వారికి వనరులు ఉన్నాయని ధృవీకరిస్తాయన్నారు.

# మాక్సివిజన్ సూపర్ స్పెషాలిటీ ఐ హాస్పిటల్‌లో వినూత్న గ్లకోమా సర్జరీ విజయవంతం



హైదరాబాద్ మేజర్ న్యూస్ : మాక్సివిజన్ సూపర్ స్పెషాలిటీ ఐ హాస్పిటల్‌లో ఒక సంచలనాత్మక వైద్య అభివృద్ధిలో, మార్కాపురం నివాసి సుబ్బులు, ఎక్సిషనల్ గోనియోటమీ అని పిలువబడే అత్యాధునిక గ్లాకోమా శస్త్రచికిత్స చేయించుకున్న మొదటి రోగులలో ఒకరు. కంటిశుక్లం శస్త్రచికిత్స. ఈ అధునాతన ప్రక్రియను డాక్టర్ కె. హర్షిత, క్యాటరాక్ట్ మరియు గ్లకోమా సర్జన్, మాక్సివిజన్ ఐ హాస్పిటల్ నిర్వహించారు మరియు రోగి యొక్క జీవన నాణ్యతను గణనీయంగా మెరుగుపరిచారు. సుబ్బులు రెండు కళ్ళలో పిగ్మెంటరీ గ్లకోమాతో బాధపడుతున్నారు మరియు గత 1.5 సంవత్సరాలుగా మూడు యాంటీ–గ్లాకోమా మందులు వాడుతున్నారు. ఆమె ఎడమ కన్ను ఇప్పటికే కంటిశుక్లం కోసం శస్త్రచికిత్స చేయగా, ఆమె కుడి కన్ను గణనీయమైన కంటిశుక్లం అభివృద్ధి చెందింది. తన పిల్లలకు దూరంగా జీవించడం వలన ఆమె తన మందుల షెడ్యూల్‌ను నిర్వహించడం కష్టతరం చేసింది, దీనికి రెండు కళ్ళకు రోజుకు మూడు సార్లు కంటి చుక్కలు వేయవలసి ఉంటుంది. ఈ సవాళ్లను పరిగణనలోకి తీసుకుని, డాక్టర్ హర్షిత తన కుడి కంటికి కంటిశుక్లం శస్త్రచికిత్సతో పాటుగా ఎక్సిషనల్ గోనియోటమీని సిఫార్సు చేసింది. ఈ మినిమల్లీ ఇన్వాసివ్ గ్లాకోమా సర్జరీ ) 5–10 సంవత్సరాల వరకు గ్లాకోమా చుక్కల అవసరాన్ని తగ్గించడం లేదా సమర్థవంతంగా తొలగించడం ద్వారా కంటిలోపలి ఒత్తిడిని స్థిరీకరించడం లక్ష్యంగా పెట్టుకుంది. సుబ్బులు మరియు ఆమె కుటుంబ సభ్యులతో విస్తృతమైన కౌన్సెలింగ్ తర్వాత, వారు శస్త్రచికిత్సను కొనసాగించడానికి అంగీకరించారు. అక్టోబర్ 2, 2023న, మాక్సివిసన్‌లో కేటరాక్ట్ సర్జరీ తో కలిపి మొట్టమొదటిసారిగా ఎక్సిషనల్ గోనియోటమీ విజయవంతంగా నిర్వహించబడింది. ఫలితాలు అద్భుతంగా ఉన్నాయి మరియు సుబ్బులు దాదాపు ఒక సంవత్సరం పాటు ఆమె కుడి కంటిలో గ్లాకోమా చుక్కల నుండి విముక్తి పొందారు. ఈ సందర్భంగా మాక్సివిజన్ ఐ హాస్పిటల్‌లోని క్యాటరాక్ట్ మరియు గ్లకోమా సర్జన్ డాక్టర్. కె. హర్షిత మాట్లాడుతూ , కొత్త గ్లాకోమా విధానాలు గ్లాకోమా కంటి చుక్కల ఉపయోగం మరియు సాంప్రదాయిక, అత్యంత ఇన్వాసివ్ సర్జరీల మధ్య వారధిగా పనిచేస్తాయి. ఈ కనిష్ట ఇన్వాసివ్ సర్జరీలు తక్కువ రికవరీ వ్యవధిని అందిస్తాయి మరియు కంటి లోపల ద్రవం పారుదలకి నిరోధకతను కలిగించే కణజాలాన్ని తొలగించడానికి ప్రత్యేకంగా రూపొందించిన సింగిల్–యూజ్ పరికరాన్ని ఉపయోగించి కేటరాక్ట్ సర్జరీతో కలిపి రోగి యొక్క సౌకర్యాన్ని మెరుగుపరుస్తాయి. కంటి ఒత్తిడి ఎంపిక చేయబడిన ప్రక్రియ రోగి యొక్క అనుకూలతపై ఆధారపడి ఉంటుంది మరియు ఆశాజనక ఫలితాలు మరియు బలమైన భద్రతా ప్రొఫైల్‌తో, ఈ శస్త్రచికిత్సలు త్వరగా ప్రజాదరణ పొందుతాయి అన్నారు

### భగత్ సింగ్, కొండా లక్ష్మణ్ నేటి యువతకు ఆదర్శం : లోక్ దళ్, పుల్లూరి

సైఫాబాద్/మేజర్ న్యూస్ :ప్రముఖ స్వాతంత్ర సమరయోధులు, తెలంగాణ స్వాప్నికుడు కొండా లక్ష్మణ్ బాపూజీ, భారత స్వతంత్ర కోసం ఊరికోయ్యను ముద్దాడిన, స్ఫూర్తి ప్రధాత భగత్ సింగ్ లు భారత ప్రజలకు ఆదర్శం అని వారు చూపించి న మార్గం నేటి యువతకు బంగారు బాట అని భారత జాతీయ లోక్ దళ్ పార్టీ, జాతీయ కార్యదర్శి, తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు. పుల్లూరు వెంకట రాజేశ్వర్ రావు కొనియా డారు శుక్రవారం అమరుల జయంతి సందర్భంగా పార్టీ కార్యాలయంలో భగత్ సింగ్, కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతి కార్యక్రమం పార్టీ నాయకులు, కార్యకర్తల సమక్షంలో ఘనంగా జరిగింది. ఈ సందర్బంగా పుల్లూరు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం కోసం తన జీవితాంతం కలలు కన్న బాపూజీ తన స్వప్నం చూడకుండానే నిస్క్రమించారని విచారం వ్యక్తం చేసారు. అతి పిన్న వయస్సులోనే దేశ స్వతంత్ర కోసం ప్రాణాలు అర్పించిన భగత్ సింగ్ నేటి యువతకు ఆదర్శం అన్నారు.

### కొండా లక్ష్మణ్ బాపూజీ చరిత్రను పాఠ్య పుస్తకాల్లో చేర్చాలి : హనుమయ్య

హైదరాబాద్/మేజర్: న్యూస్: తెలంగాణ గాంధీగా గుర్తింపు పొందిన కొండా లక్ష్మణ్ బాపూజీ, ప్రత్యేక రాష్ట్రం కోసం జీవితాన్ని త్యాగం చేశారని దళిత బహుజన పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు. మాతంగి హనుమయ్య గుర్తు చేశారు. శుక్రవారం పార్టీ కార్యాలయంలో జరిగిన బాపూజీ జయంతి కార్యక్రమం లో హనుమయ్య మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ఏర్పాటుకోసం తన ఇంటిని ఉద్యమ కార్యాలయం కోసం ఇచ్చిన ఉద్యమ స్ఫూర్తి ప్రధాత అని కొనియాడారు. ఆయన తెలంగాణకు చేసిన త్యాగాలను, సేవలను, విద్యార్థుల కు పాఠ్య పుస్తకాల్లో పొందు పర్చాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.

# తిరిగి బీఆర్ఎస్‌లోకి దొడ్ల రామకృష్ణ గౌడ్....?



**- కాంగ్రెస్ పార్టీలో కొనసాగలేడా..? - పార్టీ కార్యక్రమాలకు దూరంగా ఉండడం అందుకేనా? - తండ్రి కాంగ్రెస్.. కొడుకు బిఆర్ఎస్? - ప్రాధాన్యత లేదనే నిరుత్సాహమా.? - డివిజన్ నాయకుల్లో మొదలైన గుసగుసలు**

కూకట్ పల్లి మేజర్ న్యూస్ :శేరిలింగంపల్లి నియోజకవర్గం ఆల్విన్ కాలని డివిజన్ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ తనయుడు దొడ్ల రామకృష్ణ గౌడ్ కాంగ్రెస్ పార్టీలో ఇమడలేక, తిరిగి బిఆర్ఎస్ పార్టీలో చేరుతాడనే వార్తలు డివిజన్ నాయకుల్లో ఊపందుకున్నాయి. కాంగ్రెస్ లో చేరడం ఇష్టం లేకపోయినా తన తండ్రి చేరడంతో అఇష్టంగానే కాంగ్రెస్ పార్టీలో చేరినట్లు డివిజన్ నాయకులు గుసగుసలాడుతున్నారు. త్వరలో దొడ్ల రామకృష్ణ గౌడ్ సొంతగూటికి చేరుతాడని స్థానిక నాయకులు చర్చించుకుంటున్నారు. చేవెళ్ల మాజీ పార్లమెంట్ సభ్యులు రంజిత్ రెడ్డికి అత్యంత సన్నిహితంగా ఉండే రామకృష్ణ గౌడ్ ఈ ఏడాది ఏప్రిల్ నెలలో తన తండ్రితో పాటు, బిఅర్ఎస్ పార్టీని వీడి కాంగ్రెస్ పార్టీ లో చేరారు. నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీలో జరుగుతున్న పరిణామాలు చూసిన రామకృష్ణ గౌడ్ సొంతగూటికి వెళ్లాలనే ఆలోచనలో ఉన్నట్లు స్థానిక ప్రజల్లో చర్చనీయాంశంగా మారింది. రామకృష్ణ గౌడ్ వ్యవహార శైలి చూస్తే, కాంగ్రెస్ పార్టీ వీడి తిరిగి బిఅర్ఎస్ లో చెరబోతున్నట్లుగా అతని అనుచరులే బహిరంగంగా మాట్లాడుతున్నట్లు సమాచారం. పార్టీ మారినప్పటి నుండి, శేరిలింగంపల్లి కాంగ్రెస్ పార్టీ ఇన్ ఛార్జ్ జగదీశ్వర్ గౌడ్ కు సన్నిహితంగా మెలగడం, స్థానిక ఎమ్మెల్యే, పిఎసీ చైర్మన్ అరెకేపూడి గాంధీకి దూరంగా ఉంటున్నట్లు తెలుస్తోంది. ఇప్పటి వరకు ఎమ్మెల్యే గాంధీని కలవకపోవడం పార్టీ కార్యక్రమాల్లో పాల్గొనకపోవడం పట్ల డివిజన్ నాయకులు పలు అనుమానాలకు తావిస్తోంది. ప్రతి రోజూ తన తండ్రి వెంకటేష్ గౌడ్ నిర్వహించే కార్యక్రమాల్లో సైతం హాజరు కాకపోవడం, పార్టీ కార్యక్రమాలకు దూరంగా ఉండటం చర్చనీయాంశంగా మారింది. తండ్రితో పాటు అనేక సేవా కార్యక్రమాల్లో పాల్గొంటూ ప్రజల నడుమ మెలిగే రామకృష్ణ గౌడ్, ఈ రకంగా పార్టీ కార్యక్రమాలకు దూరంగా ఉండటం పట్ల పార్టీ మారుతాడేమోనని అతని అనుచరగణం, డివిజన్ ప్రజలు బాహాటంగానే చర్చించుకోవడం కనిపిస్తోంది. మరికొన్ని రోజులు వేచి చూస్తే తప్పా పార్టీ మారతాడా...? లేదా...? అనే విషయంపై స్పష్టత రానుంది. ఒక వేళ పార్టీ మారితే తండ్రి అధికార కాంగ్రెస్ పార్టీలో, తనయుడు ప్రతిపక్ష పార్టీ బిఅర్ఎస్ లో ఉన్నట్లు అవుతుంది. కొన్ని రోజులు ఆగితే గాని తండ్రీ కొడుకుల రాజకీయ ఉత్కంఠకు తెరపడనుంది.

## ఆవిష్కార్ స్కూల్‌కి అరుదైన గుర్తింపు



కూకట్ పల్లి మేజర్ న్యూస్:నాణ్యమైన విద్యా భోధనలు అందిస్తున్న నిజాంపేట ఆవిష్కార్ పాఠశాలకు అరుదైన గుర్తింపు దక్కింది. శుక్రవారం హైదరాబాద్ లోది ట్రైడెంట్ ఈవెంట్ లో జరిగిన ప్రతిష్టాత్మక ఆంధ్రప్రదేశ్ ,తెలంగాణా విద్యావేత్తల సదస్సులో హైదర్ నగర్ నిజాం పేట్ రోడ్ లోని ఆవిష్కార్ బిఎంఎస్ 'ది డైనమిక్ స్కూల్స్'లో విద్యా నైపుణ్యం వినూత్న బోధన పట్ల ఎడ్యుకేషన్ న్యూస్ నెట్‌వర్క్ 'ఈఎన్ఎన్'ఎడ్యుకేషన్ టుడే ఈ అవార్డు ఆవిష్కారు విద్య సంస్థకు దక్కింది. ఈ సంధర్భంగా స్కూల్ యాజమాన్యం మాట్లాడుతూ విద్యావిధానం నిబద్ధతకు ఈ అవార్డు అందుకున్నందుకు చాలా ఆనందంగా ఉందన్నారు. విద్యానైపుణ్యం వినూత్న బోధన ను గొప్పగా చేస్తూ మొత్తం సిబ్బందియొక్క అంకితభావాన్ని ప్రతిబింబిచేలా,ఈ విజయాన్ని సాధ్యం చేసినందుకు ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు విద్యార్థులకు స్కూల్ యాజమాన్యం ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

### అద్విక్ క్యాపిటల్ లిమిటెడ్ ప్రముఖ అగ్రి-ఎఫ్‌ఎమ్‌సిజి కంపెనీతో సప్లై చైన్ ఫైనాన్సింగ్ కోసం ఎంవోయూపై సంతకం

సోమాజిగూడ/మేజర్ న్యూస్: అద్విక్ క్యాపిటల్ లిమిటెడ్. ఢిల్లీ ఎన్.సి.అర్ ఆధారిత ఎమర్జింగ్ నాన్-బ్యాంకింగ్ ఫైనాన్షియల్ కంపెనీ , సప్లయ్ చైన్ ఫైనాన్సింగ్‌లో తన వ్యూహాత్మక ప్రవేశాన్ని ప్రకటిం చినందుకు సంతోషంగా ఉంది. ఈ చొరవ సంస్థ యొక్క ఉత్పత్తి సమర్పణలను విస్తృతం చేయడం మరియు వ్యవసాయ-ఆహారం, ఎఫ్ఎంసీజీ , ఎఫ్ .ఎం.సి.డి. మెటల్స్ మరియు ఇంజనీరింగ్ వస్తువులతో సహా విభిన్న రంగాలలో వ్యాపారాలకు అవసరమైన ఆర్థిక సహాయాన్ని అందించడం లక్ష్యంగా పెట్టుకుంది. కార్యాచరణ సామర్థ్యాన్ని పెంపొందించడానికి రూపొందించబడిన ఈ కార్యక్రమం లక్ష్య పరిశ్రమ సరఫరా గొలుసులలో స్థిరమైన వృద్ధిని నడపడానికి సెట్ చేయబడింది. ఈ చొరవలో భాగంగా, అద్విక్ క్యాపిటల్ ఒక ప్రముఖ అగ్రి-ప్రొడక్ట్ కంపెనీతో అవగాహన ఒప్పందంపై సంతకం చేసింది. వ్యాపార గోప్యత కారణంగా దాని గౌరవనీయ భాగస్వామి పేరును బహిర్గతం చేయలేనప్పటికీ, ఈ సహకారం దాని సరఫరా గొలుసు ఫైనాన్సింగ్ మోడల్‌ను విస్తరించడానికి పునాది వేస్తుందని కంపెనీ వాటాదా రులందరికీ హామీ ఇవ్వగలదు.సప్లై చైన్ ఫైనాన్సింగ్ ఇనిషియేటివ్ యొక్క ముఖ్య లక్షణాలు టైలర్డ్ ఫైనాన్షియల్ సొల్యూషన్స్‌ను కలిగి ఉంటాయి, ఇక్కడ వ్యాపారాలు అనుకూలీకరించిన ఫైనాన్సింగ్ ఎంపికల నుండి ప్రయోజనం పొందుతాయి, వర్కింగ్ క్యాపిటల్ మరియు ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ఇన్వెస్ట్‌మెంట్‌లు, ప్రత్యేకంగా తమ సరఫరా గొలుసు కార్యకలాపాలను ఆప్టిమైజ్ చేయడానికి రూపొందించబడ్డాయి.



కాప్రా,మేజర్ న్యూస్..చర్లపల్లి డివిజన్ పరిధిలోని న్యూవాసవిశివానగర్ కాలనీ సంక్షేమ సంఘం ప్రతినిధులు శుక్రవారం స్థానిక కార్పోరేటర్ బొంతు శ్రీదేవిని కలిసి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్బంగా తమ కాలనీలో అంతర్గత సీసీ రోడ్ల నిర్మాణం చేపట్టాలని వారు కోరారు. వెంటనే స్పందించిన కార్పోరేటర్ కాలనీలో అంతర్గత సీసీ రోడ్లతో పాటు ఇతర సమస్యలను త్వరలో పరిష్కరిస్తానని వారికి హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఏఈ కీర్తి, కాలనీ అధ్యక్షులు దుర్గారెడ్డి,కాంగ్రెస్ నాయకులు నాగిళ్ల బాల్ రెడ్డి,శ్రీకాంత్ యాదవ్,గోపాల్ యాదవ్, హీరాలాల్, ముత్యాలు,నజీర్,సదానందం తదితరులు పాల్గొన్నారు.

## స్థానికులకే డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు కేటాయించాలని వినతి



జీడిమెట్ల మేజర్ న్యూస్ : కుత్బుల్లాపూర్ నియోజకవర్గం దుండిగల్ మున్సిపాలిటీ పరిధి బహదూర్ పల్లిలోని డబుల్ బెడ్ రూమ్ ఇండ్లలో స్థానికంగా అసైన్డ్ భూములు కోల్పోయిన దళితులకు, స్థానిక ప్రజలకు కేటాయింపులు చేయాలని శుక్రవారం షాపూర్ నగర్ లోని నివాసంలో స్థానిక నాయకులు, దళిత సంఘాల నాయకులు మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్ కి వినతీ పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత ప్రభుత్వ హయాంలో అసైన్డ్ భూములు కోల్పోయిన దళితులకు, పేదలకు ఒక బ్లాకు 120 ఇండ్లు కేటాయిస్తామని గత ప్రభుత్వ నాయకులు అధికారులు హామీ ఇచ్చారని, కానీ ఇప్పటివరకు వారు అమలు చేయలేదని, ఇప్పటికీ ఒక బ్లాకు ఖాళీగా ఉందని మాజీ ఎమ్మెల్యేకు తెలిపారు. దానికి సానుకూలంగా స్పందించిన మాజీ ఎమ్మెల్యే శ్రీశైలం గౌడ్ ఈ విషయాన్నీ గౌరవ జిల్లా ఇంఛార్జ్ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు, జిల్లా కలెక్టర్ ల దృష్టికి తీసుకెళ్లి, బాధితులకు తగిన న్యాయం చేస్తానని హామీ ఇచ్చారు. గత ప్రభుత్వ హయాంలో డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల కేటాయింపుల్లో అర్హులైన పేదలకు న్యాయం జరగలేదని దానిపై విచారణ జరిపిస్తామని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మండల ఓబీసీ అధ్యక్షులు కుమార్ యాదవ్, ప్రధాన కార్యదర్శి సాదు యాదవ్, దళిత సంఘాల నాయకులు మహేందర్, రాహుల్, నర్సింగరావు, బిక్షపతి, శ్రీరాములు, ఈశ్వర్, ప్రభు, కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# అంతరించిపోతున్న ఆటలకు జీవం పోస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం

**- కార్పొరేటర్ గడ్డం మహాలక్ష్మి రామన్ గౌడ్ - ముగిసిన హైదరాబాద్ డిస్ట్రిక్ట్ స్కూల్ గేమ్స్**



హిమాయత్ నగర్ , మేజర్ న్యూస్ : పాఠశాలల్లో అంతరించిపోతున్న ఆటలకు కాంగ్రెస్ ప్రభుత్వం జీవం పోస్తున్నదని, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విద్యార్థుల మానసిక దృఢత్వం కోసం ఆటలతో సరికొత్త అధ్యాయానికి శ్రీకారం చుట్టాడని హిమాయత్ నగర్ కార్పొరేటర్ గడ్డం మహాలక్ష్మి రామన్ గౌడ్ అన్నారు. తెలంగాణ ప్రభుత్వం పాఠశాల విద్యాశాఖ తరఫున రెండు రోజులుగా నిర్వహిస్తున్న హైదరాబాద్ డిస్ట్రిక్ట్ స్కూల్ గేమ్స్ శుక్రవారం ముగిశాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా అంబర్పేట ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్, హిమాయత్ నగర్ కార్పొరేటర్ గడ్డం మహాలక్ష్మి రామన్ గౌడ్, జిల్లా డీఈవో రోహిణి తదితరులు పాల్గొన్నారు. కాచిగూడ లోని ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాలలో అండర్ 14 ,17 స్థాయిలలో బాల బాలికలకు కబడ్డీ ,ఖో ఖో పోటీలను నిర్వహించారు. ఈ పోటీలలో ప్రభుత్వ , ప్రైవేటు పాఠశాలలకు చెందిన విద్యార్థులు పాల్గొని క్రీడలను విజయవంతం చేశారు.

## మహిళా పారిశుద్ధ్య కార్మికులకు ఆరోగ్య పరీక్షలు



నిజాంపేట్ మేజర్ న్యూస్ : పారిశుద్ధ్య కార్మికులు ఆరోగ్య పరిస్థితిపై అవగాహన కలిగి ఉండాలని, వ్యాధులు రాకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని డిప్యూటీ మేయర్ ధనరాజ్ యాదవ్ యాదవ్, మునిసిపల్ కమీషనర్ డి. సౌజన్యలు అన్నారు. శుక్రవారం నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ డిప్యూటీ మేయర్ ధనరాజ్ యాదవ్ యాదవ్, మునిసిపల్ కమీషనర్ డి. సౌజన్యల పర్యవేక్షణలో నిజాంపేట్ మునిసిపల్ కార్యాలయం వద్ద స్వచ్ఛతా హి సేవా 2024 కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా మమత హాస్పిటల్, డాక్టర్ సరళ హెూమియో క్లినిక్ వారు మున్సిపల్ మహిళా కార్మికులకు వైద్యపరీక్షలను నిర్వహించారు. ఈ శిబిరంలో మమత హాస్పిటల్ డాక్టర్లు రష్మీ, విపంచి, ప్రీతీ, సాయి పూజిత, డాక్టర్ సరళ హెూమియో క్లినిక్ డాక్టర్లు ఎమ్. విజయలక్ష్మి, సరళ కుమారి హాజరై వివిధ స్థలాల నుంచి వచ్చిన మహిళా కార్మికులకు ఉచిత వైద్య పరీక్షలను నిర్వహించి, వారికి అవసరమైన మందుల్ని పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మమత హాస్పిటల్ సీఈవో శ్రీవిద్య, మేనేజర్ ఆంజనేయులు, మునిసిపల్ అధికారులు ఎస్.ఈ సత్యనారాయణ, ఎన్విరాన్మెంటల్ ఇంజనీర్ సుకృత రెడ్డి, సీనియర్ అసిస్టెంట్ ప్రార్థబ్ సింగ్, నర్సులు, ల్యాబ్ టెక్నీషియన్లు తదితరులు పాల్గొన్నారు.

## చెరువులో గుర్తుతెలియని మహిళ మృతదేహం లభ్యం

**ఆచూకీ తెలిసిన వారు 8712579961కు సమాచారం ఇవ్వండి**



జవహర్ నగర్, మేజర్న్యూస్ః జవహర్ నగర్ మున్సిపల్ కార్పోరేషన్‌లోని చెన్నాపూర్ చెరువులో గుర్తుతెలియని మహిళా మృతదేహం లభ్యమైనట్లు జవహర్‌నగర్ ఎస్‌హెచ్ఓ జి నాగరాజు తెలిపారు. శుక్రవారం సాయంత్రం చెరువులో చెపలు పట్టుకోవడానికి వెళ్లిన వ్యక్తులు చెరువులో తెలియాడుతున్న మృతదేహన్ని గుర్తించి పోలీసులకు సమాచారం అందించారు. సంఘటన స్థలానికి సీఐ నాగరాజు, ఎస్సై రాము సిబ్బందితో చేరుకుని మృతదేహన్ని బయటకు తీయించారు. సుమారు 3, 4 రోజుల క్రితం 40 సంవత్సరాల లోపు వయస్సు గల మహిళ చెరువులో పడి చనిపోయినట్లుగా తెలుస్తుందని తెలిపారు. ఆమె మెడలో పుస్తెలతాడు, నలుపు రంగు జాకెట్, పూలరంగు చీర ధరించి ఉందన్నారు. మృతురాలి ఆచూకీ తెలిసిన వారు 8712579961కు సమాచారం ఇవ్వాలని పోలీసులు తెలిపారు.